# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
గురువారం 23, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం పంపింగ్ వెల్ రోడ్, కాళోజీ నారాయణ రావు పార్కులోని బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా





## మన బడులకు.. మహర్దశ

### మొదటి విడతగా ఖమ్మం జిల్లాలో 426 పాఠశాలలు ఎంపిక

### కొనసాగుతున్న మన ఊరు - మన బడి పనులు

### పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించి రూపురేఖలు మార్చేందుకు గాను 2021 బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. 2022, మార్చి 8న వనపర్తి జిల్లా కేంద్రంలో సీఎం కేసిఆర్ మన ఊరు - మన బడి పథకాన్ని ప్రారంభించారు. మూడు దశల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు పథకాన్ని అమలు చేస్తున్నారు. మంచి నీరు, మరుగుదొడ్లు, ప్రహారీ గోడల నిర్మాణం, కిచెన్ షెడ్స్, దెబ్బతిన్న తరగతి గదుల స్థానంలో నూతన తరగతి గదుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్, డిజిటల్ విద్య అమలు, గోడలకు రంగులు వేయడంతో పాటు సీలింగ్ కూడా చేసేందుకు ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు మంజూరు చేసింది.

ఎంపిక చేసిన పాఠశాలల్లో పనుల మంజూరు బాధ్యతలు జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ప్రజలను కూడా ఈ పథకం అమలులో భాగస్వామ్యం చేశారు. పూర్వ విద్యార్థులు సైతం పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యమవుతున్నారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని మన ఊరు - మన బడి పనులు కొనసాగుతున్నాయి. మొదటి విడతగా జిల్లాలో 426 పాఠశాలలను ఎంపిక చేసి పనులు ప్రారంభించారు. కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కాగా మరికొన్ని పాఠశాలల్లో పనులు వేగంగా జరుగుతున్నాయి. మొదటి విడతగా ఫిబ్రవరి 1 నాటికి పలు పాఠశాలల్లో పనులు పూర్తి కాగా ప్రారంభించారు. మిగిలిన పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా

2లో..

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై.. ప్రజాగర్జన



2లో...

### బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జాతాలు

### మార్చి 17న హన్మకొండలో ప్రారంభం

### మూడు బృందాలుగా కొనసాగనున్న యాత్రలు

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య, జాన్‌వెస్లీ సారథ్యం

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం జాతీయ కమిటీ పిలుపుమేరకు మార్చి 17 నుంచి ప్రజా గర్జన యాత్రలు ప్రారంభిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. మూడు బృందాలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్రలకు తనతోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య, జాన్‌వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. కార్పొరేట్ తొత్తుగా మారిన బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ ఉమ్మడి వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల ముఖ్యనేతల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మార్చి 17న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సారథ్యంలో



16లో..

## గ్రంథాలయాలు.. విజ్ఞాన గనులు

ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

16లో..




## సహకార సంఘం ఛైర్మన్‌పై.. అవిశ్వాసానికి రంగం సిద్ధం

- డీసీవోకు తొమ్మిది మంది డైరెక్టర్లు వినతి



16లో..

## పోడు పట్టాల పంపిణీలో తప్పులు లేకుండా అప్‌లోడ్ చేయాలి

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



# మన బడులకు మహర్దశ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎప్పటికప్పుడు పనుల ప్రగతిని పరిశీలిస్తున్నారు. నెలాఖరు నాటికి పూర్తిగావించాలని సూచిస్తున్నారు. ఈ మేరకు చర్యలు చేపట్టారు. క్రమం తప్పకుండా పనులు జరిగితేనే అనుకున్న సమయంలో పనులు పూర్తి చేసే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో జాప్యం జరగక తప్పదు. ఒక్కొక్కసారి కూలీలు సమయానికి దొరకక జాప్యం జరుగుతుందని పలువురు ఎస్ఎంసి సభ్యులు పేర్కొంటున్నారు. ఎండలు కూడా తీవ్రమవడంతో కూలీలు కూడా ముందుకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో మన ఊరు - మన బడి పథకం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి వరకు ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెట్టారు. దీంతో కొంత మేరకు పాఠ శాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. మన ఊరు - మన బడి పథకం కిం ద సౌకర్యాలు కల్పిస్తుండడంతో వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సం ఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. మూడు దశల్లో మన ఊరు–మన బడి పథకం కింద పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ కలగనుంది.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజాగర్జన

**(మొదటి పేజీ తరువాయి..)**

హనుమకొండలో ప్రారంభమయ్యే యాత్రను జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమయ్యే యాత్రకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, నాగర్ కర్నూల్ నుంచి ప్రారంభమయ్యే యాత్రకు జాన్‌వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. మూడు బృందాలుగా నిర్వహించే యాత్రలు మార్చి 30వ తేదీ నాటికి హైదరాబాద్‌లోని తుర్కయాంజల్ ప్రాంతానికి చేరుకుంటాయని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే యాత్రల ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రజలపై విపరీతంగా పన్నుల భారం వేస్తూ.. కార్పొరేట్లకు తొత్తుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఏటేటా దిగజారుతుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ స్పష్టం చేసిందని తెలిపారు. తొమ్మిది శాతంగా ఉన్న ఆర్థిక పురోభివృద్ధి క్రమేణా 7.4శాతం నుంచి ప్రస్తుతం 6.8శాతానికి దిగజారిందని, 2023,24 నాటికి ఇది 6.1శాతానికి చేరుకునే అవవకాశం ఉందని ఐఎంఎఫ్ తెలిపిందన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతుందన్నారు. డిసెంబర్ నాటికి 8.96శాతంగా ఉనక్న పట్టణ నిరుద్యోగిత 7.4శాతం నుంచి 7.5శాతానికి చేరిందని చెప్పారు. గ్రామీణ నిరుద్యోగితను పరిష్కరించే ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌కు ఏటా రెండు లక్షల కోట్ల కేటాయింపులు పెంచాల్సి ఉండగా..తగ్గిస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. దేశంలో కార్పొరేట్ల ఆస్తులు విచ్చలవిడిగా పెరుగుతుండగా ప్రజల జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారుతున్నాయని పేర్కొన్నారు. హెడెన్‌బర్గ్ పరిశోధన ప్రకారం ఆదానీ గ్రూపు ఆస్తులు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ఈ గ్రూపునకు అప్పగిస్తుండడం వల్లే ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందన్నారు. మొన్నటి బడ్జెట్‌లో వ్యవసాయ, ఉపాధి హామీ, విద్యారంగం కేటాయింపులు గణనీయంగా తగ్గాయన్నారు. ఎరువుల సబ్సిడీపై కోత విధించారని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, గవర్నర్లు బీజేపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారన్నారు. చివరకు న్యాయ వ్యవస్థలో సైతం బీజేపీ జోక్యం చేసుకోవడంపై మండిపడ్డారు. ప్రజగర్జన యాత్రలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలన్నింటినీ ప్రజలకు వివరిస్తామని తెలిపారు.

అన్ని జిల్లాల్లో యాత్రలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. యాత్రల్లో భాగంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, సభలు ఉంటాయన్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో జాతీయ నాయకులు సైతం ఈ సభల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ ఉమ్మడి నాలుగు జిల్లాల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మల్లు లక్ష్మి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, సాదుల శ్రీనివాస్, చక్రపాణి, బండి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ పరిపూర్ణ కమ్యూనిస్టు

**ప్రాణత్యాగమే కాదు.. నిర్బంధంలో సైతం ప్రజల కోసం పనిచేయడం పెద్ద సవాల్**

**సమసమాజంగా మార్చడమే విప్లవం లక్ష్యం**

**ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన రెడ్ బుక్ డే కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




**ఖమ్మం, ప్రభాతవార్త**

భగత్‌సింగ్ గొప్ప దేశభక్తుడే కాకుండా పరిణితి చెందిన కమ్యూనిస్టు అని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. చనిపోవడమే త్యాగం కాదని, పాలకుల నిర్బంధం ఉన్నా ప్రజల కోసం పనిచేయడమే విప్లవకారులకు పెద్ద సవాల్ అని అదే గొప్ప త్యాగమని ఆయన అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ కమ్యూనిస్టు పార్టీని నిర్మించాలని, ఆ సిద్ధాంతానికి చివరిదాకా కట్టుబడి ఉండాలని చెప్పారు. రెడ్ బుక్ డే సందర్భంగా ఖమ్మంలోని సుందరయ్య భవనంలో కేంద్రంలో భారత విప్లవ కెరటం భగత్‌సింగ్ పుస్తక సామూహిక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడారు. ప్రపంచ మానవాళి విముక్తి కోసం మార్క్స్, ఎంగెల్స్ రచించిన కమ్యూనిస్టు మ్యానిఫెస్టో గ్రంథాన్ని గతేడాది పఠించామన్నారు. ఈ ఏడాది భగత్‌సింగ్ పుస్తకాన్ని చదువుతున్నామని చెప్పారు. హింస ద్వారానైనా బ్రిటీష్ వారిని పారదోలాలంటూ భగత్‌సింగ్ భావించారని వివరించారు. పార్లమెంట్ మీద బాంబు వేసిన ఘటనలో 1931, మార్చి 23న అతిచిన్న వయస్సులో ఉరికంబం ఎక్కిన గొప్ప దేశభక్తుడు ఆయన అని చెప్పారు. 1925లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. భారతదేశంలో మార్క్సిజం పట్ల పూర్తిస్థాయి అవగాహన లేని కాలంలో పరిపూర్ణ కమ్యూనిస్టుగా భగత్‌సింగ్ పరిణతి చెందారని అన్నారు. అయితే ప్రగతిశీల భావాలున్న బుద్ధుడు, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ వంటి వారిని కమ్యూనిస్టులు సొంతం చేసుకోలేదని వివరించారు. మనువాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించి పోరాడిన అంబేద్కర్‌ను బీజేపీ సొంతం చేసుకుంటున్నదని చెప్పారు. అభ్యుదయ భావాలను ఒడిసి పట్టుకోవాలని, అలాంటి వారిని కమ్యూనిస్టు పార్టీ సొంతం చేసుకోవాలని కోరారు. దోపిడీని, అన్యాయాన్ని ఎదిరించడం, సమాజాన్ని మార్చడమే విప్లవమని వివరించారు. సమసమాజంగా మార్చడమే విప్లవ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి భారవి, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెమీఫైనల్‌కు జయగిరి జట్టు

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 22:**

ఆరూరి గట్లుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెసిఆర్ ప్రీమియర్ లీగ్ వర్ధన్నపేట నియోజకవర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో బాగంగా సూపర్ 8లో ఘన విజయం సాధించిన జయగిరి జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంది. జక్కలొద్ది జట్టుతో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ చేసిన జయగిరి జట్టు 14ఓవర్లల్లో 5వికెట్లు కోల్పోయి 147 పరుగులు సాధించగా ప్రత్యర్థి జట్టు 74పరుగులకు 9వికెట్లు కోల్పోయి ఓవర్లు ముగియడంతో 73 పరుగుల తేడాతో జయగిరి జట్టు ఘన విజయం సాదించింది. ఈ సంధర్భంగా గ్రామ సర్పంచ్ బొల్లవేణ రాణి రాజు, ఉపసర్పంచ్ ఎలిమె రమేశ్, జడ్పిసి రేణేకుంట్ల సునీత ప్రసాద్, ఎంపిటిసి పల్లె చంద్రకుమార్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు జట్టుకు అభినందనలు తెలియజేశారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 55 బృందాలతో చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మంగళవారం నాటికి 1,74,631 మందికి కంటి పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి 42,428 మందికి రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేయాల్సి ఉన్నదని ఆయన తెలిపారు. జిల్లాలో 109 గ్రామ పంచాయతీలు, 28 వార్డుల్లో కార్యక్రమం పూర్తి చేసినట్లు, 43 గ్రామ పంచాయతీల్లో, 13 వార్డుల్లో కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఆయన అన్నారు. కంటి పరీక్షలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలు పంపిణీ చేసినట్లు, పారిశుధ్య ఆటోలు, వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. మాలతి, స్థానిక కార్పొరేటర్ రుద్రాని శ్రీదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివారి తెప్పోత్సవం

**కురవి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి కురవి పెద్దచెరువులో తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను గ్రామంలోని పురవీదుల గుండా ఊరేగించి కురవి పెద్దచెరువు వద్ద పూజలునిర్వహించి స్వామివారి ఉత్సవమూర్తులను హంసవాహనంపై పెద్దచెరువు నందు ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమం నందు గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పెద్దచెరువు వద్ద ఏర్పాటు చేసిన భాణాసంచా,తెపోత్సవాన్ని వీక్షించి ఆనందడోలికలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ బాదావత్ రామునాయక్, సర్పంచ్ నూతక్కి నర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, అర్చకులు అనిల్‌కుమార్‌శర్మ, పండు, వేదపండితులు శ్రీకర్, శ్రీకాంత్,శ్రీనివాస్‌శర్మ,విజయ్‌కుమార్, పుణ్యమూర్తి,రవిజేత, శివుడు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశుసంపద సంరక్షణకు ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**లింగాలఘణపురం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**

జిల్లాలో పశుసంపద సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుతాగించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పశుసంపదకు పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి కృషిచేస్తుందని అన్నారు. పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎండాకాలంలో మూగజీవాలు రక్షణకోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నట్టల నివారణ మందు పంపిణీ వలన పశుసంపద అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈనెల 22నుంచి 28వరకు జిల్లాలో (24)టీంలతో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాగించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని గొర్రెలు, మేకల కాపరులు పాడిపరిశ్రమ రైతులు గమనించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.లక్ష్మీమనోహర్, డాక్టర్ నర్సయ్య, అనిత, భగవాన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలను దగాచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## ఉత్తర్‌ప్రదేశ్ ఎంపీ రాంజీ గౌతమ్

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి22ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీలను దగాచేస్తున్నాయని బీఎస్‌పీ ఏడురాష్ట్రాల జాతీయ కన్వీనర్ ఎంపీ రాంజీ గౌతమ్ విమర్శించారు. బుధవారం డివిజన్ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని కెఆర్.గార్డెన్‌లో బీఎస్‌పీ జనగామ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుజన ఆత్మీయ నియోజకవర్గ సమావేశంలో రాంజీ గౌతమ్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొనిమాట్లాడారు. ఇప్పుడున్న పార్టీలు దొరల పార్టీలని, రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు దొరలదగ్గర పాలేర్లుగా పనిచేస్తున్నారన్నారు. బీఎస్‌పీ పార్టీ దొరల పార్టీ కాదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిలు దొరల పార్టీలో చేరి కేసీఆర్‌కు బానిసలయ్యారని పేర్కొన్నారు. వీరు నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. దళితబంధు, గొర్లు, బర్లు ఇచ్చేపథకాలు మనల్ని బోర్లించే పథకాలన్నారు. తాను మండల, గ్రామస్థాయిలో కమిటీలనుపరిశీలించడానికి వచ్చానని ఆయన తెలిపారు. పదిరోజుల పర్యటనలో భాగంగా రేపు వర్ధన్నపేట, కరీంనగర్‌లో కమిటీలను పరిశీలిస్తామని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో లక్షల మంది పేదలకు ఇండ్ల పట్టాలు, ఇండ్లు కట్టించిన ఘనత మాయావతికి దక్కుతుందన్నారు. బీఎస్‌పి గెలిస్తేనే పేదల బతుకులు మారుతాయని, మీ అమూల్యమైన ఓటును డబ్బులకు అమ్ముకోవద్దని, రానున్న ఎన్నికల్లో బీఎస్‌పీకి వేసి మీ భవిష్యత్‌ను మార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ గొల్ల సతీష్, వెంకటేష్, చౌహాన్ పాల్గొన్నారు.

# వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి: కలెక్టర్ గౌతమ్ ఆదేశం

-పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించవని వార్నింగ్-ప్రధాన రహదారులపై ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ఆదేశం

వైరా, ఫిబ్రవరి22,(ప్రభాతవార్త): వైరాలో సమీకృత లెజెండ్ నాన్ వెజ్ మార్కెట్ భవనాలు నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. మధిర నుండి ఖమ్మం వెళుతూ మార్గమదనయంలోని వైరాలో కలెక్టర్ ఆగి సమీకృత నాన్ వెజ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ముందుగా ఇండోర్ స్టేడియంకు వచ్చిన కలెక్టర్ ఆ స్టేడియంలో పోయిన టిఎస్ఆర్ఎస్ గురుకుల విద్యార్థినిలు ఆడుతున్న షటిల్ క్రీడలను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం కిటికీలకు అద్దాలు వగలకుండా



ఇనపజాలీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం క్యాంపు కార్యాలయం ఎదురుగా పాత కూరగాయల మార్కెట్ స్థలంలో నిర్మాణంలో ఉన్న మార్కెట్ భవనాలను ఆయన పరిశీలించారు. పాత కూరగాయల మార్కెట్లో భవనాలు పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ అనితను ప్రశ్నించారు. తాపీ మేస్త్రీలు, కూలీలు కొరతల వలన పనుల్లో జాపనయం జరుగుతుందని ఆమె కలెక్టర్కు వివరించారు. దీంతో వకింత ఆగ్రహానికి గురైన కలెక్టర్ రెండు భవనాల పనులను సమాంతరంగా నిర్మాంచాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ పనులు విషయంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే సహించని స్పష్టం చేశారు. నాణ్యత ప్రమాణాలతో భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వైరాలోని ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని కలెక్టర్ వైరా మున్సిపాల్ కమిషనర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నారపోగు అరుణ, పంచాయతీ రాజ్శాఖ అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపంథా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి,ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త): ప్రజా ఉద్యమాలు, వర్గ పోరాటాలలో అంతమంగా సాయుధ పోరాటంతోనే ఈ వ్యవస్థను మార్చాలని మండలంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని 10 గ్రామాలలో బుధవారంఘనంగా నిర్వహించారు. సత్తుపల్లిలోని నీలం రామచంద్రయ్య భవనంలో పార్టీ ఆవిర్భావ వేడుక సందర్భంగా సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గంటా శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడతూ మండల వ్యాప్తంగా పది గ్రామాలలో పార్టీ ఆవిర్భావ వేడుక సందర్భంగా సభలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజా పదంలో ప్రత్యామ్నాయ విప్లవం రాజకీయాలను నడవడం నిజమైన విప్లవోద్యమాన్ని నిర్మించడమే పార్టీ లక్ష్యమని




అన్నారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారి విధానం అమలవుతుందని, మార్కెట్ కోసమే ఉత్పత్తి జరుగుతుందన్నారు. సమాజం పెట్టుబడి దారి సమాజంగా మారిందని, అర్థభూస్వామికి కాలం చెల్లిందనిఅన్నారు. సిద్ధాంతం ముసుగులో అవలంభిస్తున్న జడత్వ విధానాలను విస్మరించాలని మారిన పరిస్థితులకు అనుగుణంగా కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని సమాజానికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శరత్, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాఘవులు, నారాయణ, మల్లేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# 10న బీసీ గర్జన మహా సభను విజయవంతం చేయండి

సత్తుపల్లి,ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త): సత్తుపల్లిలోని సిద్ధారం రోడ్డునందు గల లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాల్లో మార్చి 10 తేదీన బీసీల గర్జన మహా సభను ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. ఈ మహా సభలో గౌవర రాజ్య సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అ ధ్యక్షులు ఆర్ కృష్ణయ్యతో పాటు ప్రముఖ పారిశ్రామిక వేత్త కందిమల్ల నాగ ప్రసాద్, కాసోజు శంకరమ్మలతో పాటు అనేక మంది రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని ఈ సభను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం బీసీ గర్జనకు సంబంధించిన పోస్టర్ను హైదరాబాదులోగల బీసీల కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడేపల్లి కృష్ణమాచారి, జాతీయ నాయకులు లాల్ కృష్ణ, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, విద్యార్థి




సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, రాష్ట్ర నాయకులు రాజేందర్, ఖమ్మంజిల్లా అధికార ప్రతినిధి పంతంగి వెంకటేశ్వర్లు, లింగనబోయిన పుల్లారావు, మరీదు ప్రసాద్, వెంకటాచారి, రాఘవులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యం

కామేపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా చారిత్రాత్మక అభివృద్ధి జరుగుతుందని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్నారాయణ అన్నారు.

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బలగాని గోపికృష్ణ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి రామచంద్రనాయక్,భూక్యా శ్రీనునాయక్,మండల అధ్యక్షులు జర్పుల రామారావు సారధ్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. సంక్షేమంలో ఇతర దేశాలకు మన దేశం న వ్వా ర్తి దా య ఁ క ం నిలిచిందన్నారు. త్వరలో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను ఎన్నికలకు సమావేశాల ద్వారా సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ



సమావేశంలో నాయకులు రాయల రమణయ్య, జాలె శ్రీనుయాదవ్, రాజబోయిని గోపి, పిచ్చయ్య, మల్లెంపాటి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## 29 వరకు గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

కామేపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): పశువైద్య,పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో గురువారం నుండి ఈనెల 29వ,తేదీ వరకు కామేపల్లి మండల పరిధిలోని గ్రామాలలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమంను నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ గోపీక్రిష్ణ బుధవారం తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించిన్నట్లు వెల్లడించారు. నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం విజయవంతంకు తాము చేస్తున్న కృషికి గొర్రెలు, మేకల పెంపకందారుల తోపాటు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## శబరి వైన్స్లో చోరీ

సత్తుపల్లి, ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త): సత్తుపల్లి పట్టణ శివారు పెద్ద వంతెన దగ్గర ఉన్న శబరి వైన్స్లో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అర్థరాత్రి సమయంలో శబరి వైన్స్లోకి ప్రవేశించి 1920 మద్యం బాటిల్స్ ను ఎత్తుకెళ్లారు. వీటి విలువ రూ. 3 లక్షల 6 వేలు ఉంటుందని బాధితుడు చింతలపాటి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ రాము సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జగన్ ఆకస్మిక మృతి

వైరా, ఫిబ్రవరి22,(ప్రభాతవార్త): వైరా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపా రవేతనత శబరి వాటరర్ ప్లాంట్ అధినేత శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయం మాజీ చైర్మన్ వెచ్చా జగన్ బుధవారం తెల్లవారు జామున 4.30 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. జగన్ మృతికి నివాళులు అర్పిం చిన వారిలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,



కట్టా కృష్ణార్జున్రావు, వనమా చిన్ని, మాదినేని దుర్గాప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ బానోతు చంద్రావతి తదితరులు భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించారు.

## శంకర్కు అంతర్జాతీయ బహుమతి

మహబూబాబాద్,ఫిబ్రవరి2 1,(ప్రభాతవార్త): ఈ నెల 19న నిర్వహించిన ఫొటోగ్రఫీ సొసైటి ఆఫ్ అమెరికా, 54వ హౌరా కలర్ సెలూన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్ ఎర్రబోయిన శంకర్ ఉత్తమ ఫొటోగ్రఫీ అవార్డు అందుకున్నారు. వివిధ దేశాల నుండి 463మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొనగా ఇతను తీసి పంపించిన నలుగురు స్త్రీలు కూర్చొని నవ్వుతూ ఉన్న చిత్రానికి బ్లాక్ అండ్ వైట్ విభాగంలో ప్రథమ బహుమతి వచ్చినట్లుగా ఆన్లైన్లో ప్రకటించినట్లు ఆయన శంకర్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO. 247 OF 2021.
Between :
Bondalapati Subhadra & others .....Plaintiffs
AND
N.Swathi ... Defendant
To
N.Swathi, D/o.N.V.Narasimha Rao, Aged about 40 Years, R/o.1-100, Buggapadu Village, Sathupally Mandal, Khammam District, T.S. ... DEFENDANT
Please take notice that the Plaintiffs have filed the above suit against you for Specific Performance. The above suit is posted to 16-03-2023. You are hereby summoned to appear before the Hon'ble Court on 16-03-2023, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.
SCHEDULE OF THE PROPERTY
ALL that piece and parcel of the open land bearing Plot No.19, admeasuring 300 Sq.Yards, in Survey No.61 Part, Situated at Batasingaram Village and Gram Panchayat, erstwhile under Hayathnagar Mandal, Presently under Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and bounded by: NORTH: 25' Wide Road, SOUTH:Plot No.20, EAST : Plot No.22, WEST :Plot No.18.
(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Hayathnagar,Dt: 20-02-2023
COUNSEL FOR THE PETITIONERS.

# హానీ ట్రాప్‌లో చిక్కొద్దు

### –కొత్త నెంబర్ కాల్స్‌ను లిఫ్ట్ చేయకండి
### –జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్


**మహబూబాబాద్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:** మీకు తెలియని కొత్త నెంబర్స్ నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చేయెద్దని, లిఫ్ట్‌చేసి హానీ ట్రాప్‌లో చొక్కొద్దని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సైబర్ నేరాలలో భాగంగా జిల్లాలో హానీ ట్రాప్‌కు సంబందించి నేరాలు భాగా జరుగుతున్నాయని, స్త్రీ,పురుషలు అనే తేడా లేకుండా ఈ హానీట్రాప్‌లో చిక్కుకుంటున్నారని తగు జాగ్రత్తలు పాటించి హానీట్రాప్‌లో పడకూడదని సూచించారు. మీకు తెలియని వ్యక్తులను సోషల్‌మీడియా అకౌంట్‌లో ఎట్టి పరిస్థితితుల్లో స్నేహితులుగా చేసుకోకూడదన్నారు. ఒక వేళా లిఫ్ట్ చేయాల్సి వచ్చినప్పుడు మీ ఫోన్ కెమెరాపై వెలును అడ్డుగా పెట్టాలని తెలిపారు. ఒకవేళ మీకు హానీట్రాప్ జరిగితే భయపడకుండా సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో గాని, 1930,100నెంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు.





# నిరుపయోగంగా మార్కెట్ గిడ్డంగి

### ఐదేళ్లయినా లేని విద్యుత్ సౌకర్యం
### రూ.3 కోట్ల వ్యయంతో నిర్మాణం
### నిర్వహణలో రాజ్యమేలుతున్న నిర్లక్ష్యం








**గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

రైతుల ఉత్పత్తులను నిల్వ చేసేందుకు భారీ వ్యయంతో నిర్మించిన మార్కెట్ గిడ్డంగి నిర్వహణలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి లక్షణంగా నిర్మించిన ఈ గిడ్డంగి ద్వారా ఆశించిన లక్ష్యం నెరవేరకుండా పోతున్నది. అటు మార్కెట్ కమిటీకి ఇటు రైతులకు ఏవిధంగానూ ఉపయోగపడకుండా నిరుపయోగంగా ఉంటున్న గిడ్డంగిని నిర్వహణలోపం వెంటాడుతోంది. గిడ్డంగి నిర్మాణ సమయంలో పాక్షికంగా మాత్రమే ప్రహరీగోడను నిర్మించి వదిలివేయగా మూడేళ్ల తర్వాత ఇప్పుడు గిడ్డంగి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టగా ఆ నిర్మాణంలో కూడా జాప్యం చోటు చేసుకుంటున్నది. ఇంకో విచిత్రమైన విశయం ఏమిటంటే ఈ గిడ్డంగి నిర్మించి ఏళ్లు గడుస్తున్నా శాశ్వతంగా విదు ్యత్ సౌకర్యం ఏర్పాటు చేయడంలో పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తుండడంతో అందులో పూర్తి చేసి పెట్టిన ఎలక్ట్రిఫికేషన్ పనులు నిర్వాహకుల పనితీరును వెక్కిరిస్తున్నాయి. గిడ్డంగి నిరంతర పర ్యవేక్షణ కొరకు అదే ప్రాంగణంలో నిర్మించిన సెక్యూరిటీగార్డు గది అప్పుడే శిథిలదశకు చేరుతున్నది. నిర్యక్షా ్యనికి నిలువుటద్దంలా కనిపిస్తున్న ఈ గిడ్డంగికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నెక్కొండ వ్యవసాయమార్కెట్ పరిధిలో ఉన్న గూడూరు మండలంలో రైతుల ప్రయోజనాన్ని ధృష్టిలో పెట్టుకొని నాబార్డు వారి సహాయంతో వేర్‌హౌసింగ్ స్కీం కింద సుమారు రూ.3 కోట్లు వెచ్చించి పట్టణంలోని పాకాలవాగు ఒడ్డున ఐదేళ్ల క్రితం పెద్ద గిడ్డంగిని నిర్మించారు. ఐదువేల మె ట్రిక్ టన్నుల సామర్థ ్యంతో నిర్మించిన ఈ గిడ్డంగి నిర్మాణ సమయం నుండి కూడా నిర్లక్షా ్యనికి గురవుతున్నది. నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలను కూడా అధికారులు పట్టించుకోని పరిస్థితుల్లో క్రమంగా గిడ్డంగి పగుళ్లకు గురవుతున్నది. గిడ్డంగిలో విదు ్యత్ సౌకర్యం కొరకు వైరింగ్‌తో పాటు ఇతర ఏర్పాట్లు కూడా చేసినప్పటికీ ఇప్పటి వరకు విదు ్యత్ కనెక్షన్ తీసుకోకపోవడం గమనార్హం. గిడ్డంగి నిర్మాణం పూర్తయిన రెండేళ్ల తర్వాత ఇందులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి బేళ్లను నిల్వ ఉంచారు. యేడాది క్రితం వాటిని ఖాళీ చేయగా మళ్లీ ఇప్పటి వరకు ఈ గిడ్డంగి గురించి పట్టించుకున్న పరిస్థితి లేదు. ఇటీవల సివిల్ సప్లయ్ ్స శాఖ వారు ఈ గిడ్డంగిని అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ విద్యుత్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో దానిని విరమించుకున్నట్లు తెలిసింది. గిడ్డంగిని అద్దెకు ఇవ్వడం వల్ల మార్కెట్ కమిటికి ప్రతి నెల రూ.వేలల్లో ఆదాయం సమకూరే అవకాశం ఉంది. విద్యుత్ కనెక్షన్‌కు ఇబ్బంది లేకుండా గిడ్డంగి పక్క నుండే ప్రధాన రహదారిపై విదు ్యత్ లైన్ కూడా అందుబాటులో ఉంది. అయినప్పటికీ విద్యుత్ సౌకర్యం విశయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం ఆశ్చర్యకరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గిడ్డంగిలో పత్తిబేళ్లు నిల్వ ఉంచిన సమయంలో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగించినప్పటికీ ఆ తర్వాత వారిని పక్కకు పెట్టడంతో ప్రాంగణంపై ధృష్టి పెట్టే వారు లేకుండాపోయారు. సిడబ్ల్యుసి ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రాతిపదికన సెకూ ్యరిటీగార్డులను ఏర్పాటు చేసిన క్రమంలో ఈ పరిస్థితి ఏర్పడిందని తెలుస్తున్నది. మార్కెట్ కమిటీ నుండి గిడ ్డంగికి కాపలాగా కనీసం ఒక వాచ్‌మన్ కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. గిడ్డంగి నిర్వహణలో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్యంపై మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులు ధృష్టి సారించాలని, విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసి గిడ ్డంగిని ఉపయోగంలోకి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా మార్కెట్ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావును దీనిపై 'ప్రభాతవార్త' ప్రశ్నించగా గిడ్డంగికి విద్యుత్ కనెక్షన్ లేని విశయం వాస్తవమేనని, త్వరలో ఇందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. గిడ్డంగిని అద్దెకు కూడా ఇచే ్చందుకు ప్రయత్నిస్తునట్లు తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్, అట్రాసీటీ, ఎంఎస్‌పి నాయకులు

### అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టాలని వినతి
### వీలైనంత త్వరలో భవనాలు నిర్మాణం చేపడతాం
### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యను ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నాయకులు బుధవారం కలిసి అంబేద్కర్ భవన నిర్మాణం కాలాయాపన చేయడంతో ఆక్రమణదారులు స్థలాన్ని ఆక్రమించుకోవడానికి చూస్తున్నారని, అంబేద్కర్ భవనం నిర్మాణం త్వరగా చేపట్టాలని తెలిపారు. మాదిగ దండోరా జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రవి మాదిగల ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మాణం వీలైనంత త్వరగా చేపడతామని, స్థలాన్ని ఎవరైనా కబ్జా చేయాలని చేస్తే ఊరుకునేది లేదని, స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని తెలిపారు. జిల్లాలో అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) కు ఫైనాన్సియల్ అప్రోవల్ ఇబ్బందులు అవుతున్నందున 15 రోజులల్లో ఉన్నతాధికారు లతో మాటా ్లడి జిల్లాలో అన్ని భవనాలు గోవిందరావుపేట తో సహా అంబేద్కర్ భవన్‌లు నిర్మాణం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, జిల్లా నాయకులు నద్దునూరి రమేష్ మాదిగలు పాల్గొన్నారు.

# అక్రమ రియల్ దందాపై జడ్పీ చైర్మన్ కన్నెర్ర

### అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన జడ్పీ చైర్మన్
### మంగపేట రెవెన్యూ సమస్య లపై చర్చ
### అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి
### ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలోని సమీప ప్రాంతాల్లో అక్రమ రియల్ దందాను అరికట్టాలని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ఈ మేరకు ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్‌ను బుధవారం కలిసి అక్రమ లే అవుట్‌లపై, మంగపేట రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గత కొంత కాలంగా ములుగు జిల్లా కేంద్రంలో వ్యవసాయ భూములను నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్న రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో డిటిపిసి లే అవుట్ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లను తొలగించి వాటికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లను కట్టబెడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులైనా సరే నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోక తప్పదని జడ్పీ చైర్మన్ అడిషనల్ కలెక్టర్‌తో స్పష్టం చేశారు. మంగపేట మండలంలోని భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట బిఆర్‌ఎస్ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ మంగపేట వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, నాయకులు రాజు యాదవ్, ఉడుగుల శ్రీనివాస్, చిట్టమల్ల సమ్మయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ గుడి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి

**పాలకుర్తి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :**

ఈనెల 26న శంకుస్థాపన చేయనున్న సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణ స్థలాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిశీలించారు. శంకుస్థాపన ఏర్పాట్లను చూశారు. స్థలం చదును చేస్తుండగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, శంకుస్థాపన రోజున నిర్వహించనున్న భారీ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని పలుసూచనలు చేశారు. వివిధ కమిటీలు వేసుకోవాలని, ఆయాకమిటీలకు బాధనయతలు అప్పగించాలన్నారు. మహారాష్ట్ర నుంచి బంజారా వేదపండితులు వస్తారన్నారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చే భక్తులకోసం చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. రాష్ట్రంలో మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎకరా స్థలంలో అద్భుతంగా నిర్మిస్తున్న సేవాలాల్ గుడి, ఫంక్షన్‌హాల్, లంబాడాల సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టేలా ఉంటుందన్నారు. ఆ రోజు లంబాడాలు తమ సంస్కృతిని ప్రతిబింబిస్తు సంప్రాదాయ వస్త్రధారణలో రావాలని మంత్రి సూచించారు. పనులు వేగంగా పూర్తిచేయాలని తెలిపారు.

### కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్

కార్యకర్తలే పార్టీకి పెట్టని కోటలని, కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, దేశంలో ఇలాంటి పార్టీ లేదని మంత్రి దయాకర్‌రావు అన్నారు. 60లక్షల సైన్యం ఉన్న పార్టీ కూడా ఇదే అన్నారు. పార్టీ కార్యకర్తలకుఅండగా ఉంటూ వారికి ఉచిత బీమా చేసి వారు మృతిచెందితే వారి కుటుంబానికి ఆసరాగా ఉంటున్న పార్టీ కూడా ఇదే అన్నారు. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికిచెందిన పార్టీ క్రియాశీల కార్యకర్త చిన్నాల రమేష్ కొద్దినెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఆయన భార్య మౌనికకు పార్టీ బీమా రూ.2లక్షల చెక్కును మంత్రి దయాకర్‌రావు తిరుమలగిరిలో అందచేశారు. ఈసందర్భంగా మౌనిక పార్టీకి, పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్, మంత్రి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మంత్రి దయాకర్‌రావు తిరుమలగిరిలో గ్రామస్తులంతా దుర్గమ్మ పండుగ చేసుకుంటుండగా వారి గ్రామానికి వెళ్లి ప్రజలకు దుర్గమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. తల్లి దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఉప్పుగల్లు విద్యార్థి

**జఫర్‌గడ్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :**

మండలంలోని ఉప్పుగల్ జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యాఇర్థ కస్తూరి ప్రవీణ్ రాష్ట్రస్థాయి అత్లెటిక్ పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు కిషన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఇటీవల జిల్లాస్థాయిలో 18సంవత్సరాలలోపు విద్యార్థుల విభాగంలో వందమీటర్ల పరుగు పందెంలో, లాంగ్‌జంప్‌లో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన ప్రవీణ్ రాష్ట్రస్థాయికి ఎంపిక య్యాడని తెలిపారు. ఈనెల 25, 26వ తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో వెంకటాపతి,వెంకటేశ్వర్లు,వెంకటేశ్వరరెడ్డి,మనోహరస్వామి పాల్గొన్నారు.



# మధిరలో పర్యటించిన జిల్లా కలెక్టర్--అభివృద్ధి పనుల పరిశీలన
# -నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశాలు

మధిర,ఫిబ్రవరి22ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ విపిగౌతమ్ మధిర పట్టణంలో బుధవారం పర్యటించారు, పట్టణంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పట్టణానికి చేరుకున్న ఆయన తొలుత మధిర చెరువు వద్ద చేపడుతున్న పనులను పరిశీలించారు. ఆక్కడి నుండి ఆయన సమీకృతమార్కెట్ భవనాల నిర్మాణాల వద్దకు వచ్చిన ఆయన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేసిన ఆయన గుత్తేదారు సుధాకర్‌తో వారంరోజుల్లో పనులను పూర్తిచేయాలని సూచించారు. చిరువ్యాపారులకు ఏర్పాటుచేసిన బడ్డీకొట్ల ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన ఇక్కడ అవసరమైన ఏర్పాట్లను చేయాలని కమీషనర్‌ను ఆదేశించారు. అనంతరం తెలంగాణ తల్లివిగ్రహం వద్దనుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ఏర్పాటుచేయబోయే నాలుగులైన్ల రహదారి



పనులకు సంబందించి కమీషనర్ రమాదేవి, ఛైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్‌లతో చర్చించి పలు సూచనలు చేసారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై ప్రిన్సిపల్ సెక్రెటరి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం వందపడకల ఆసుపత్రి నిర్మాణ పనులను, సమీపంలో చేపడుతున్న మినీ స్టేడియం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ కె.రాజేష్,ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ ఇఇ ఉమామహేశ్వరరావు,డిఇ



శ్రీనివాసరావు, మధిర ఆసుపత్రి ఇంఛార్జ్ డా.అనిల్‌కుమార్, ఐబిడిఇ నాగబ్రహ్మాం, ఎఇ వినీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్ట్‌ల వినతి :**

మధిర నియోజకవర్గ కేంద్రంలో గడిచిన 20ఏళ్ళుగా వర్కింగ్‌జర్నలిస్ట్‌లుగా ఉన్న అర్హులైన వారందరికి ఇండ్లస్థలాలను అందించాలని కోరుతూ మధిర ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ఇండ్లసాధన కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందచేసారు.

## ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇవో

మధిర,ఫిబ్రవరి22ప్రభాతవార్త

మండల పరిధిలోని దెందుకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎంఇవో వై.ప్రభాకర్‌తో కలిసి పాఠశాలకు వెళ్ళిన ఆయన పాఠశాలలో ఉన్న సమస్యలపై విద్యార్థులను ,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. డిఇవో తనిఖీకి వచ్చిన సమయంలో హెచ్‌ఎం నారాయణదాసు భోజనానికి మధిరకు వెళ్ళినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. హెచ్‌ఎంగా అదనపు బాద్యతలు నిర్వహిస్తున్న ఈయన విధినిర్వహణల పట్ల అలసత్వం వహించడంతో పాటు పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలలో ప్రొటోకాల్‌ను పాటించకుండా వ్యవహరిస్తున్నట్లు గ్రామసర్పంచ్ కోటవిజయశాంతి జిల్లా కలెక్టర్‌కు, డిఇవోకు ఫిర్యాదుచేసారు. ఈనేపధ్యంలో డిఇవో పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిసింది. కాగా హెచ్‌ఎం నారాయణదాసును, ఉపాధ్యాయులను విచారించిన డిఇవో ఈమేరకు



చర్యలు తీసుకుంటారని తెలిసింది. కాగా గ్రామంలో నెలకొన్న రాజకీయపార్టీల నాయకుల మధ్య నెలకొన్న ఆధిపత్యధోరణులు ఈగ్రామంలో పనిచేస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయులపై ఇతర ప్రభుత్వ యంత్రాంగాలపై ప్రభావం చూపుతున్నదని, ఈపరిస్థితుల నేపధ్యంలో వీరిలో అభద్రత నెలకొన్నదని గ్రామంలో పలువురు పేర్కొనడం గమనార్హం.

## దొపిడి వ్యవస్థను కూల్చడం ద్వారానే సమస్యలు పోతాయి



మహబూబాబాద్(నెహ్రూసెంటర్), ,ప్రభాతవార్త:

.ారతదేశంలో ప్రజలు తమపై కొనసాగుతున్న అనేకరకాల దోపిడిలను రూపుమాపడానికి వ్యవస్థ మార్పే ఏకైక పరిష్కారం అని సిపిఐ(ఎంఎల్)ప్రజాపంద జిల్లా నాయకులు ములుకూరి జగ్గన్న అన్నారు. సిపిఐ(ఎంఎల్)ప్రజాపంద ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ప్రజాపంద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజాపంధ నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ప్రజలపై సాగుతున్న దొపిడి,అణిచివేత,వివక్షత పోవాలంటే జనతా ప్రజాతంత్ర విప్లవ మార్గంలో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పాలకవర్గ పార్టీలు ప్రజలమధ్య చీలిక తీసుకొచ్చి మరింత కాలం అధికారాన్ని స్థిరపరుచుకుంటూ బహుళజాతి కంపెనీలకు దేశప్రజల శ్రమశక్తిని, సహజసంపదలను దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాన తెస్తానన్న సిఎం కేసిఆర్ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యాడన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విదానాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం, పైండ్ల యాకయ్య, ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, రాపాక శంకరయ్య, ఆలకంఉట్ల కొమురయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అవినీతిపై విచారణ జరపాలని కలెక్టర్‌కు వినతిపత్రం



వైరా, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో అవినీతి క్రమాలు జరిగాయని, వాటిపై తక్షణమే విచారణ చేపట్టాలని వైరా మున్సిపల్ కౌన్సిలర్‌ల ఆధ్వర్యంలో కలెక్టర్ గౌతమ్‌కు బుధవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, వాటిపై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు డాక్టర్ దారెల్లి కోటయ్య, చల్లగుండ్ల నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, ధనేకుల వేణు, ఇమ్మడి రామారావు పాల్గొన్నారు.

## పసిపాపపై అత్యాచారం కేసులో నిందితుడికి 25 సంవత్సరాల జైలు శిక్ష

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో 2018 జూన్ నెలలో ఒక సంవత్సరంన్నర పసిపాపపై అత్యాచారానికి పాల్పడిన ముద్దాయి అజ్మీరా సాయికిరణ్‌కు కొత్తగూడెం జ్యుడిషియల్ కోర్టు 25 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10వేల జరిమానాను బుధవారం విధించింది. సంవత్సరంన్నర పసిపాపపై అత్యాచారం చేసిన సంఘటనలో 2018 జూన్ నెలలో దుమ్ముగూడెం పోలీసులు అజ్మీరా సాయికిరణ్‌పై కేసు నమోదు చేశారు.




## చిలుకూరులో కంటివెలుగు శిబిరం



మధిర,ఫిబ్రవరి22ప్రభాతవార్త

మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో పిహెచ్‌సి దెందుకూరు వైద్యుడు పృధ్వి ఆధ్వర్యంలో బుధవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు.గ్రామపంచాయితీ సహకారంతో పాత హైస్కూల్ భవనంలో ఏర్పాటుచేసిన ఈశిబిరాన్ని సర్పంచ్ నిడమానూరు సంధ్యావంశీ, కంటివెలుగు వైద్యురాలు సునీతలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో 18ఏళ్ళు నిండిన వారికి శిబిరంలో వైద్యపరిక్షలు చేయడం జరుగుతుందని, అవసరమైన వారికి కంటి అద్దాలను అందచేయడంతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్‌లకు సిఫార్సు చేయడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి ఆరోగ్యసిబ్బంది సనపగోవింద్,లంకాకొండయ్య,నాగమణి,అరుణ,ఐకెపిసిసి కోటిరెడ్డి, కంటివెలుగుసిబ్బంది ప్రశాంత్,మల్లిఖార్జున్, ఆశా,అంగన్‌వాడీ, ఐకెపి,ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలాశాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మధిర,ఫిబ్రవరి22ప్రభాతవార్త



తపాలాశాఖ అమలు చేస్తున్న పథకాలను సేవలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మధిర సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ వి.బాజీబాబు కోరారు. బుధవారం మధిర పోస్ట్ ఆఫీస్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోస్టల్‌శాఖ ద్వారా మహామేళ కార్యక్రమాన్ని ఈనెల 24వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు కార్యాలయానికి వెళ్ళి సేవలను పొందిన తీరుకు భిన్నంగా పోస్టల్‌సిబ్బందే ఇంటికి వచ్చి వారికి ఆన్‌లైన్ పోస్టల్‌ఖాతాను తెరిపించే అవకాశాన్ని సౌకర్యాన్ని కల్పించిందన్నారు. పోస్టల్ ఖాతా కావాలనుకునే వారు 'పోస్ట్ ఇన్ఫో' యాప్‌ద్వారా చిరునామా తదితర సర్వీస్ రిక్వెస్ట్‌ను నమోదుచేయాలని అన్నారు. అనంతరం తపాలా సిబ్బంది ఇంటికి వచ్చి తదుపరి ప్రక్రియ ను పూర్తి చేసి పాస్‌బుక్‌ను అందివ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఖాతా కలిగిన వారికి ఇంటర్‌నెట్‌బ్యాంకింగ్,మెబైల్‌బ్యాంకింగ్ ద్వారా ఆర్‌డి, ఎఫ్‌డి, ఎంఎస్‌సి,కెవిపిఖాతాలను తెరిచే సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

## భద్రాద్రివాసికి ద్విచక్రవాహనం అందజేత

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :



భద్రాచలం వాసి తూతిక ప్రకాష్ అనే వ్యక్తి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమం, గతంలో కరోనా ఫస్ట్‌వేవ్, సెకండ్‌వేవ్‌ల గురించి సైకిల్‌పై 4వేల కిలోమీటర్ల వరకు రాష్ట్రంలోని ప్రజలకు అవగాహన కల్పించినందుకు రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎం.వీ రవిచంద్రల ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఒక ద్విచక్రవాహనాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షుడు అరికెల్ల తిరుపతిరావు, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## 33వ ప్లీనరీ మొదటి రోజు సక్సెస్ : కేడెం ఆల్బర్ట్

**- ప్లీనరీ సమావేశాలకు భారీగా తరలివచ్చిన ఐఎన్‌టీయూసీ శ్రేణులు**

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*



ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి, సెక్రటరీ జనరల్, కోల్ మైన్స్ లేబర్ యూనియన్ బి.జనక్ ప్రసాద్ సారధ్యంలో ఢిల్లీలో బుధవారం నిర్వహించిన 33వ ప్లీనరీ ఫెడరేషన్ సభలకు పాల్గొన్నట్లు ఐఎన్‌టీయూసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కేడెం ఆల్బర్ట్ అన్నారు. సుమారు 200 మంది ప్రతినిధులు రాష్ట్రం నుంచి హాజరయ్యారు. అదే విధంగా తొమ్మిది దేశాల నుంచి యూనియన్ ప్రతినిధులు ఐఎన్‌టీయూసీ ప్లీనరీ సభలలో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఐఎన్‌టీయూసీ ఆలిండియా కోల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్, అదే విధంగా జార్ఖండ్ ఎమ్మెల్యే కుమార్ జై మంగళ్ ను, అదే విధంగా ఐఎన్‌టీయూసీ ఆలిండియా కోల్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ఎస్ క్యూ జామను మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడినడ, త్యాగరాజు, జాన్, వికాస్‌లు పాల్గొన్నారు.

## బాల్యం నుంచే క్రమశిక్షణ, సమాజ హితం అలవర్చాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*



బాల్యం నుంచే క్రమశిక్షణ, సమాజహితం అలవర్చాలని జీఎం పర్సనల్ బసవయ్య అన్నారు. వరల్డ్ థింకింగ్ డే సందర్భంగా జీఎం పర్సనల్ బసవయ్య ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్‌పార్కులో ఉన్న సింగరేణి డిస్ట్రిక్ట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. అనంతరం శాంతిర్యాలీని ప్రారంభించారు. సర్వమత ప్రార్థనలు చేశారు. దేశభక్తిని, సేవా నిరతిని బోధించాలని, స్వార్థం అసూయ ద్వేషాలను విడనాడాలని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, సీహెచ్ శారద, సుశీల్ కుమార్, సాయినిరంజన్, వి.వెంకటస్వామి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆవిర్భావ వేడుకలు

*ములకలపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండలంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో మూకమామిడి, తిమ్మంపేట, గుండాలపాడు, తాళ్లపాయ, రాచన్నపేట, కమలాపురం, జగన్నాధపురం, పాత గంగారం, ముత్యాలంపాడు పంచాయతీల్లో 65 గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో వాడవాడలా ఆవిర్భావ వేడుకలు జరిగాయని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎత్తుగడలు, పథకాలు, మార్చుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించి నూతన ప్రజాతంత్ర విప్లవ సాధనకై ప్రజాపంథా పార్టీ ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నూపా భాస్కర్, పోతుగంటి లక్ష్మణ్, మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండల నాయకులు శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, ఒరుగంటి శ్రీను, నకిరికంటి నాగేశ్వరరావు, పుష్పాల నాగేశ్వరరావు, వెల్కం చలమన్న, కారం వెంకటేశ్వర్లు, తిమ్మంపేట ఎంపీటీసీ నూపా సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్‌గా తీర్చిదిద్దాలి



*ములకలపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మొగరాలగుప్ప గ్రామాన్ని చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్‌గా తీర్చిదిద్దాలని చైల్డ్‌లైన్ 1098 జిల్లా సమన్వయకర్త రాజ్‌కుమార్ అన్నారు. ములకలపల్లి గుడ్‌షప్పర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నారులతో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలిగినప్పుడే చిన్నారులు వారికి సంబంధించిన విషయాన్ని తల్లిదండ్రులతో పంచుకుంటారన్నారు. చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి లక్ష్యాలను నిర్దేశించుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా వారికి బాలల హక్కులు, బాలల చట్టాలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పించి బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్యవివాహ చట్టం గురించి వివరించారు. ప్రధానంగా ఆన్‌లైన్‌లో చిన్నారులు ఎడిక్ట్ కాకుండా క్రమంగా వారి అలవాట్లను తల్లిదండ్రులు దూరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 1098 చైల్డ్‌లైన్ సిబ్బంది బషీర్, గుడ్ షప్పర్డ్ సిస్టర్స్ డైరెక్టర్ నిర్మల, సిబ్బంది సాగర్, ముత్యం, సుజాత, కరుణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎంసీ కమిటీ ద్వారా టీవీ వితరణ

*చండ్రుగొండ, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*



మండలంలోని ఎంపీపీఎస్ ఆర్లపాడు (శ్రీరాంపురం) పాఠశాలకు బుధవారం టీవీని వితరణ చేశారు. దాతలు సుమారు రూ.15 వేలు విలువ చేసే టీవీని బహుకరించారు. ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... డిజిటల్ రంగంలో దీక్ష యాప్‌లో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, సులభతరంగా లెసన్స్ అర్థం చేసుకోవడం జరుగుతుందని అన్నారు. నోడల్ ఆఫీసర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సంజీవరావు, హెచ్‌ఎం లోకేష్, ఎస్‌ఎంసీ చైర్మన్ కృష్ణయ్య, సుబ్బయ్య, సత్తి నాగేశ్వరరావు, పాపారావు, రమేష్, చందులాల్, రామకృష్ణ, సీఆర్‌పీ శ్రీను, దేవీ, దాతలు కృష్ణారావు, వెంకటేశ్వర్లు, ముక్తేశ్వరరావు, నాగ రాజు, రాజు, సుబ్బారావు, కిస్మత్, శంకర్, వెంకటరామయ్య, రాజశేఖర్, మధు సూధన్‌రావు, రాజా, కృష్ణయ్య, బాబురావు పాల్గొన్నారు.

## 25న మండల సర్వసభ్య సమావేశం

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*

ఈ నెల 25వ తేదీన లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ సభ్యులు అందరూ మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సమావేశానికి హాజరుకావాలని, ఎవరూ గైర్హాజరుకావొద్దని చెప్పారు.

## విద్యుత్ చార్జీల సమస్యపై విచారణకు హాజరైన అధికారికి వినతిపత్రం

*ములకలపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*

హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి నిర్వహించిన విద్యుత్ చార్జీల సమస్యపై జరిగిన విచారణ కార్యక్రమంలో ములకలపల్లి జడ్పీటీసీ, టీపీసీసీ సభ్యురాలు సున్నం నాగమణి సంబంధిత టీఎస్ ఈఆర్‌సీ చైర్మన్ తన్నీరు రంగారావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ డివిజన్ కార్యాలయం పాల్వంచ నుంచి అశ్వారావుపేటకు మార్చాలని, ములకలపల్లి మండలంలో తిమ్మంపేట, పొగళ్లపల్లి, తాళ్లపాయ, పాతగుండాలపాడు, చౌటుగూడెం పంచాయతీల్లో లోవోల్టేజీ కారణంగా విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని, మండల కేంద్రంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఐదు పంచాయతీలకు 40 కిలోమీటర్లదూరంలో ఉందని, దీనివల్ల కరెంటు అంతరాయం ఏర్పడి కూడా మోటార్లు కాలిపోతున్నాయని, 11కేవీ సబ్‌స్టేషన్ మంగళిగుట్టలో స్థలం కేటాయించడంతో అక్కడ నిర్మించాలని ఆ వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు తాండ్ర శ్రీనివాసరావు, మంతపురి సత్యనారాయణ, కారం రాము, ఉపసర్పంచ్ పాతగుండాలపాడు, శివరామరాజు, వీరాస్వామి, కీసర సమ్మయ్య, తాటి రాజు, కొండ్రు నాగేష్, తాటి వెంకటేశ్వర్లు, బారిస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# చెరువు అక్రమణలు తొలగించి హద్దులు ఏర్పాటు చేయించాలి

## - కలెక్టర్ అనుదీప్‌ను కలిసి వినతి పత్రం అందించిన ఎడవల్లి కృష్ణ



పాల్వంచ, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని చింతలచెరువు ఆక్రమణలు తొలగించి సర్వే జరిపించి హద్దులు ఏర్పాటు చేయడం, మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, కేటీపీఎస్‌కు సంబంధించి సీఎస్ఆర్ నిధులు కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో కాకుండా వేరే పనులకు మళ్లించడం గురించి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ కలెక్టర్‌ను కలిసి మెమోరాండం అందించారు. అనంతరం ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ... పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఆక్రమణలకు లోనైన చింతలచెరువును ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా సర్వే జరిపించి, హద్దులు ఏర్పాటు చేసిన తరువాత మాత్రమే ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలైన ప్రతిపాదించగలరని, ఇటీవల పత్రికల్లో వస్తున్న ట్యాంక్‌బండ్ పనులు స్థానిక ప్రజలకు రీక్రియేషన్ కోసం ఉపయోగపడేలా తప్ప దాని మీద 50 అడుగుల భారీ రహదారులు నిర్మించి రియల్టర్లకు అనుకూలంగా ప్రతిపాదిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారన్నారు. పాల్వంచ చింతలచెరువు శిఖం భూములు రాజకీయ నాయకుల కంబంద హస్తాల్లో ఉండి అక్రమ లేఅవుట్లు గురవుతున్నాయని, ఇలాంటి వాటిని తొలగించి మొత్తం హద్దుల ఏర్పాటు చేసి పాల్వంచ ప్రజలకు మానసిక ఉల్లాసాన్ని కలిగించే పార్కులు, థియేటర్లు, వైజ్ఞానిక కేంద్రాలు నిర్మించాలని, పాల్వంచ మున్సిపాలిటీల్లో ఇటీవల మంజూరైన నిధులను అత్యంత ప్రాధాన్యత ఉన్న డ్రైనేజీ వ్యవస్థకు ఉపయోగించాలని, కేటీపీఎస్ యాజమాన్యం సీఎస్ఆర్ నిధులు కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో కాకుండా గతంలో వేరే ప్రాంతాలకు మళ్లించడం జరిగిందన్నారు. ఆ నిధులను కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో వినియోగించగలరని అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో కొంత మంది రియల్టర్లకు, కొంత మంది రాజకీయ నాయకులు వారి ఆస్తులు ఉన్న ప్రాంతాలకు ఏ మాత్రం జనావాసాలు లేని ప్రాంతాల్లో గతంలో నిధులను వినియోగించ డం జరిగిందన్నారు. అదే విధంగా ఇప్పుడు కూడా అలాంటి నిధుల దుర్వినియోగ ప్రతిపాదనలు జరుగుతు న్నట్లు తెలుస్తుందన్నారు. ఇలాంటి వాటిని తమరు నివారించి ఈ క్విడ్‌ప్రోక్యూని అరికట్టాలని అన్నారు. పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు చారి, సీనియర్ నాయకులు పైడిపల్లి మనోహర్‌రావు, కొండం వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, రాము నాయక్, చంద్రగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## బాబూక్యాంప్ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

చుంచుపల్లి, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త):




మండలంలోని బాబూక్యాంప్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీపీ బాదావత్ శాంతి బుధవారం ప్రారంభించారు. బాబూక్యాంప్ పంచాయతీ సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇంతకాలం కనీస సౌకర్యాలు లేని సింగరేణి క్వార్టర్లలో ప్రజలకు సేవలు అందించిన సర్పంచ్ బాబురావును కొనియాడారు. కలెక్టరేట్‌కు ఎంతో కార్యాలయాన్ని మార్చడంతో ఈ పట్టుదలతో కార్యాలయాన్ని కలెక్టర్ ద్వారా బాబూక్యాంప్ పంచాయతీకి ఏర్పాటు చేసుకున్నందుకు సర్పంచ్ బాబురావును, ఉప సర్పంచ్ శ్రీనును అభినందించారు. ఆరీఫ్‌ఖాన్, భద్రం, సిబ్బంది పాల్గొన్నారు.



## పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ : ఎడవల్లి

చుంచుపల్లి, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్రలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చుంచుపల్లి తండా, హౌసింగ్ బోర్డు కాలనీలో ఆయన పాదయాత్ర చేశారు. ప్రతీ ఒక్కరికీ కరపత్రాలు పంచారు. రాష్ట్ర ప్రజలపై బీఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న నిరంకుశ పాలనను ప్రజల కళ్లకు కట్టినట్లు వివరిస్తూ ముందుకు సాగారు. అదే విధంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు తగు గిట్టుబాటు ధరకు కొనుగోలు సామాన్లు వచ్చేవని కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడైతే అధికారంలోకి వచినచందో కానీ సామాన్య ప్రజల నడినడ విరుస్తుందని అన్నారు. రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, సకినాల వెంకటేశ్వరరావు, గిన్నారపు నాగేందర్, కోటేష్ నాయక్, రఘునాథ్, ఆంతోటి రాజు, శనగ లక్ష్మణ్, ఫైజుద్దీన్, రుక్మాంగదర్, శ్రీనివాస్, పవన్‌లు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవాన్ని ఘనంగానిర్వహించాలి

కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త):



సింగరేణిలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జీఎం పర్సనల్ బసవయ్య అన్నారు. హెడ్డాఫీసులోని తన ఛాంబర్‌లో మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణపై సేవా సెక్రటరీ సుమభాను, సభ్యులతో ఆయన మాట్లాడారు. సూచనలు చేశారు. మార్చి 7వ తేదీన మంగళవారం సీఈఆర్ క్లబ్‌లో సేవా సభ్యులు, మహిళలకు ఆటల పోటీలు ఉంటాయని చెప్పారు. విజేతలకు 8వ తేదీన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతి ప్రధానం ఉంటుందని అన్నారు డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, సీనియర్ పీవోలు బేతిరాజు, గట్టు స్వామి, సుశీల్ కుమార్, సేవా సెక్రటరీ మునీలా, షరీఫ్, వహీదా, సుజాత, పుష్పా, రమ, లత, అరుణ, బిందు పాల్గొన్నారు.

## ఓ శుభకార్యంలో విదేశీయుల సందడి

చంద్రుగొండ, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త):



చంద్రుగొండ మండల పరిధిలోని అయ్యన్నపాలెం గ్రామంలో జరిగిన శుభకార్యంలో విదేశీయులు సందడి చేశారు. ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా ఓ చిన్న బ్యాటరీ షాప్ నిర్వహించుకుంటున్న తమ్మిశెట్టి నాగరాజు - సత్యవతి దంపతుల కుమార్తె హాసిని ఓణీల అలంకరణ మహోత్సవ కార్యక్రమానికి అమెరికా నుంచి ఇండియాకు వచ్చిన విదేశీయులు పలువురు బుధవారం జరిగిన కార్యక్రమానికి తమ బందువులతో పాటు విచ్చేసి సందడి చేశారు. హాసినిని ఆశీర్వదించారు. వారితో కొందరు సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడనాడరు. ఇండియన్ కల్చర్ చాలా బాగుందంటూ తెలిపారు. మరి ముఖ్యంగా చీరలో తయారైన మహిళలను ఆసక్తిగా విదేశీయులు చూడటం విశేషం.

# జీఎంను కలిసిన మథర్ థెరిస్సా సేవా సంస్థ ప్రతినిధులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్, శ్రీరాం రమేష్‌లను విశ్వమాత మథర్ థెరిస్సా సేవా సంస్థ ఆధ్వర్యంలో కలిసి రుద్రంపూర్, ధన్‌బాద్, గౌతంపూర్ పంచాయతీల్లోని ప్రజలకు అందుబాటులో అంతిమయాత్ర రథం లేదని, దానివల్ల ఇబ్బందులు పడుతున్నారని, కొత్తగూడెం నుంచి రావడానికి చాలా సమయం పడుతుందని అన్ని డబ్బులు వెచ్చించలేకుండా ఉన్నారని అన్నారు. దాతలు కోరగా దాత తోట సంతోష్‌కుమార్, రాజులు తమ తల్లి జ్ఞాపకార్థం వాహనాన్ని ఏర్పాటు చేసానతమని హామీ ఇవ్వడం జరిగింది. అట్టి వాహనాన్ని కూడా వెంటనే ఏర్పాటు చేయడం జరిగింది. దానికి కొన్ని మరమ్మతులు అవసరమై ఉన్నందున మరమ్మతులు చేయించే స్థోమత తమ సంస్థ ఒక్కదానికే లేనందున



ఏరియా జీఎం, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడుఎండీ రజాక్‌ల సహాయంతో వారిని కలిశారు. ఈ విషయాన్ని వారు అర్థం చేసుకొని మరమ్మతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. దాతలను అభినందించారు. 2004 నుంచి ఇప్పటి వరకు అనేక సమాజ సేవా కార్యక్రమాలు చేయుచున్న సేవా సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చెరిపల్లి నాగరాజు, గోపు కుమార్, చిట్టి సంపత్, సంస్థ అధ్యక్షుడు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత యాకయ్య, చిన్ని శ్రీనివాస్, సంపత్, ప్రభాకర్, మధు, రాములు పాల్గొన్నారు.

## చాతకొండ బెటాలియన్ కమాండెంట్‌గా శివప్రసాద్‌రెడ్డి

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్ కమాండెంట్‌గా శివప్రసాద్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ములుగుగూరు 4వ బెటాలియన్ నుంచి బదిలీపై వచ్చిన ఆయన చాతకొండ బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యతగా చేపట్టిన సందర్భంగా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. బెటాలియన్‌కు సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు.

# అభివృద్ధిలో.. ముందంజ

**తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శం**

**గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ రేగా కాంతారావు**



*కరకగూడెం,ప్రభాతవార్త:* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని కలవలనాగారం నుండి కన్నాయిగూడెం వరకు సుమారు 21 లక్షల రూపాయలు అంచనావ్యయంతో నిర్మించనున్న బీటీ నిర్మాణ పనులకు శంకుస్థాపన.కౌలురూ గ్రామంలో రాయన పేట నుండి ఎల్లాపురం వరకు,2కోట్ల 34 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన,రేగుళ్ల క్రాస్ రోడ్డు నుంచి తుమ్మలగూడెం వరకు సుమారు 21 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించ నున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో అనతి కాలంలోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాదించి దేశంలోనే అగ్ర స్తానంలో నిలిచిందన్నారు.తెలంగాణ రాష్ట్రం సాదించిన తరువాత సీఎం కేసీఆర్ సారద్యంలో విద్యా,వైద్యం,వ్యవసాయం,మౌలిక వసతులు సంక్షేమ రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు.మరింత అభివృద్ధి జరగాలంటే మళ్ళీ బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు.గ్రామాల్లో ఒకప్పుడు మట్టి రహదారులు ఉండేవి కాని ఇప్పుడు ప్రతీ గల్లీకి సీసీ రోడ్లు,బీటీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతీ పల్లెల స్వరూపాన్ని పూర్తిగా మర్చిటందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని,పల్లెల్లో ప్రగతికి కావల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.పల్లెలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతూ ప్రజలు సంతోషంగా జీవనం సాగించాలనేదే తన ప్రధాన లక్ష్యం అన్నారు.

# ఈ నెల 24,25 తేదీల్లో అప్రెంటిస్ అవేర్‌నెస్ వర్క్‌షాప్

**-మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:* ఈ నెల 24, 25 తేదీల్లో ఐటీఐలో ఉత్తీర్ణత సాధించిన అన్ని ట్రేడ్‌ల అభ్యర్థులకు కొత్తగూడెంలో అప్రెంటిస్ అవేర్‌నెస్ వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 24న సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌస్ కొత్తగూడెం నందు డెల్‌గేట్స్ మీటింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం 9:30 గంటల నుండి 5:00 గంటల వరకు అవేర్‌నెస్ వర్క్‌పాప్ జరగనున్నదని, మధ్యాహ్నం లంచ్ ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ నెల 25న రెండో రోజు ఉదయం 10:00 గంటల నుండి



మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రభుత్వ ఐటీఐ కొత్తగూడెం క్యాంపస్ నందు అప్రెంటిస్ అవేర్‌నెస్ వర్క్‌షాప్‌కు ఎంపికైన డెలిగేట్స్‌తో పాటు ప్రభుత్వ ఐటీఐ కొత్తగూడెం, కృష్ణసాగర్, మణుగూరుకు చెందిన ఐటీఐ అభ్యర్థులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

# దళితుడనే సాయన్న పట్ల కేసీఆర్ వివక్ష

**- బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:* శాసన సభ్యుడిగా ఐదుసార్లు గెలిచి ప్రజలకు సేవలందించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మరణిస్తే దళితుడు అనే కారణంతో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించకపోవడం శోచనీయమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి సాయన్న ఆత్మకు శాంతి చేకూరాలని అంబేద్కర్ విగ్రహం ఎదుట బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. మూడు రోజుల క్రితం అనారోగ్యంతో సాయన్న మరణిస్తే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరపకుండా అవమానించడం దొర అహంకారానికి నిదర్శనమని, నేటికీ ప్రభుత్వం సరైన కారణాలు చెప్పడం లేదని విమర్శించారు. సాయన్నకు జరిగిన అవమానం తెలంగాణ బహుజన జాతికి జరిగిన అవమానమని అన్నారు. దలితుల పట్ల కేసీఆర్ మొదటి నుంచి అవమానకర రీతిలో వ్యవహరిస్తున్నారని మండిపడానడరు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సాయన్న చనిపోతే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని ప్రశ్నించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజం బీఆర్ఎస్‌కు బుదినద చెప్పడం ఖాయమన్నారు. జిల్లా ఇంచార్జి గందం మల్లికార్జున్, కోలా మల్లికా, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కేతిని కుమారి, నాగేశ్వరరావు, సరిత పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులను మోసం చేసింది

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు చిన్ని**

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*



రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులను పూర్తిగా మోసం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ చిన్ని అన్నారు. మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన ఉల్వనూరు గ్రామంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని, మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్తూ గిరిజనుల ఓట్లు దండుకొని గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. అదే విధంగా గిరిజనులకు డబుల్‌బెడ్‌రూం ఇల్లు కట్టిస్తామని, అదే విధంగా గిరిజనులందరికీ ఉద్యోగాలు కల్పిసానతమని చెప్పి నెరవేర్చలేదని అన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలు ఇచ్చే దానిపైనే మొదటి సంతకం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యడ్లపల్లి శ్రీనివాసకుమార్, పైడిపాటి రవీందర్, తిమిరి నరేంద్రబాబు, కోనేరు నాగేశ్వరరావు, రాపాక రమేష్, హరిహరన్, బూత్ అధ్యక్షుడు తేజావత్ సక్రు, బాడిస శివాజీ, పాయం వసంతరావులు పాల్గొన్నారు.

# ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం కుమార్తెల లక్ష్మిప్రసన్న,భాగ్యలక్ష్మిల ఓణీల అలంకరణ వేడుకకు తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు,హజరై చిరంజీవులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఆయన వెంట మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్దే బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం

*పినపాక ప్రభాతవార్త:*



మండల పరిధిలోఓని సీతారాంపురం గ్రామపంచాయతీలో బీటీపీఎస్ నుండి పెంట్నగూడెం వరకు రూ.1,98లక్షల అంచనా వ్యయియంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం కేసీఆర్న ఎంతో కృషి చేస్తున్నారని, గ్రామాల అభివృద్దే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమాన్నరు. గ్రామాలలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన రోడ్లు, విద్య, వైద్యంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతుగా కృషి చేయడం జరుగుతుంది అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ ఎంది సుబ్బారెడ్డి, స్థానిక సర్పంచ్ మహేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సొసైటీ చైర్మన్ కొండేరు రాము, సర్పంచుల సంఘం అధ్యక్షులు నరసింహారావు, ఉప సర్పంచుల సంగం, మండల అధ్యక్షులు నాగభూషం, రైతు సమన్వయ సంఘం అధ్యక్షుడు దొడ్డ శ్రీనువాసరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసుబాబు, ముక్కు వెంకటనరసారెడ్డి, ఎంపీటీసీలు శేఖర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూనియన్ బలోపేతానికి, ఏరియాలో సమస్యలపై సుధీర్ఘ చర్చ

*కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:* రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ మెంబర్, జీఎం కమిటీ మెంబర్, ట్రెజరర్, బ్రాంచ్ కమిటీ, పిట్ సెక్రటరీలు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో టీబీజీకేఎస్ బలోపేతానికి, టీబీజీకేఎస్‌కు కట్టుబడి ఉంటామని చర్చించారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడినడ, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్యల సూచనలతో యూనియన్‌ను భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం, గుండా రాయలింగు, మురాద్, మోహన్‌రెడినడ, జల్లి కిరణన, గోపు కుమార్, జీఎం కమిటీ మెంబర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## సీపీఐ ఆధ్వర్యంలో బూత్ కమిటీల సమావేశం

### -పాల్గొన్న పట్టణ కార్యదర్శి సునీల్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని వివిధ కాలనీలలో సీపీఐ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశాలను బుధవారం నిర్వహించారు. త సమావేశానికి ముఖ్యఅతిధిగా సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునీల్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ .. ప్రతి బూత్ స్థాయిలో సీపీఐని బలోపేతం చేయడమే లక్ష్యంగా బూత్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తూ, రాబోయే ఎన్నికల యుద్ధంలో సీపీఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీ సమావేశంలో సీపీఐ నాయకులు బల్లా సాయికుమార్, సింగ్ కోటి, కొలిపాక శివ, తిరుపతివాసు, నానిపల్లి శ్రీను, జీవన్, జయకర్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద ఆవిర్బవ వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద ఆవిర్భవించి సంవత్సరం నిండిన సందర్భంగా భద్రాచలంలో ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అశోక్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో భద్రాచలం డివిజన్ కార్యదర్శి కెచ్చెల కల్పన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ .. మారిన పరిస్థితులకు తగిన ఎత్తుగడలతో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద భావిస్తున్నారనే అభివాదాన్ని, మితవాదాన్ని నిరాకరిస్తుందని రంగారెడ్డి వివరించారు. ప్రజలు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కుమారి, షకీరా, వరలక్ష్మి, రేవతి, నాగరత్నం, లక్ష్మీ, చిన్న తల్లి, రాజు, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూరిళ్ళు దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని చిన్న అర్లగూడెం గ్రామానికి చెందిన కారం వీరభద్రం అనే వ్యక్తికి చెందిన పూరిళ్ళు బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో మంటలు చెలరేగడంతో ఈ అగ్నిప్రమాదం సంబవించి ఇంట్లో ఉన్న వస్తువులు, సామాగ్రి, దుస్తులు సర్వం అగ్నికి ఆహుతి అయ్యాయి. చుట్టు పక్కల ప్రజలు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాకపోవడంతో పూరిళ్లు మొత్తం దగ్ధమై కుటుంబసభ్యులు నిరాశ్రులై రోడ్డున పడ్డారు. ఆర్లగూడెం ఉపసర్పంచ్ వర్సా నర్సింహారావు, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వపరంగా అందే పరిహారాన్ని త్వరిత గతిన అందేలా చర్యలు చేపడతామని బాధిత కుటుంబాన్ని అన్నివైపులా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## అండర్ 19మహిళా క్రీడాకారిణి గొంగడి త్రిషను సన్మానించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య బుధవారం మహిళా అండర్ 19 ప్రపంచ కప్‌లో అద్భుత ప్రతిభను కనబరిచి ప్రపంచ కప్పును ఇండియా అండర్ 19టీంలో గెలవడం కీలక భూమిక పోషించినటువంటి గొంగడి త్రిషను హైద్రాబాద్‌లోని వారి నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ .. ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని తన బిడ్డను ఈ స్థాయికి తీసుకువచ్చిన తన తండ్రి రామిరెడ్డిని చూస్తే నాకు చాలా గర్వంగా ఉందని, సాధారణంగా ఆడపిల్ల పుడితే డాక్టర్, ఇంజనీరింగ్ చదివించి ఒక మంచి అబ్బాయిని చూసి పెళ్ళి చేసి వేరే ఇంటికి పంపించేస్తారని, కానీ రామిరెడ్డి మాత్రం తన బిడ్డను ప్రపంచం గర్వించదగ్గ క్రీడాకారునిగా తీర్చిదిద్దడం భద్రాచలం ప్రాంత వాసులకు నిజంగా గర్వించదగ్గ విషయమని, అలాగే త్రిష కూడా తన తండ్రి కలలను ఎక్కడ వమ్ము చేయకుండా కష్టపడి ఈ స్థాయికి చేరుకోవడం ఎంతో గొప్ప విషయమని, ఏజెన్సీ ప్రాంతంలో పుట్టిన మట్టిలో మాణిక్యం అని, త్రిష ఇదే కృషి, పట్టుదలతో మహిళా సీనియర్ టీంకి ఆడాలని కోరుకుంటున్నానని, తనకు తగిన గుర్తింపు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, భద్రాచలం హోటల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, తెల్లం నరేష్, బుర లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి పథకం ప్రారంభం

### -ప్రారంభించిన వోల్వో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండిలో వోల్వో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రక్షిత మంచినీటి పథకాన్ని బుధవారం ప్రారంభించారు. సుమారుల రూ. 7లక్షల వ్యయంతో నిర్మించిన ఈ పథకం ద్వారా గ్రామస్తులకు 24 గంటల మంచి నీరు అందుబాటులో ఉంటుందని వివరించారు. వోల్వో గ్రూపు సీఎస్సార్ పథకంలో భాగంగా మంచినీటి పథకాన్ని నిర్మించినట్లు ఓలో సంస్థ డైరెక్టర్ జీవిరావు తెలిపారు. సారపాకలో ఐటీసీ సంస్థ సౌజన్యంతో ఈ పథకాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా స్థలదాత తాళ్లూరి పంచాక్షరయ్యను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య, వోల్వో సంస్థ ఉన్నతాధికారులు సుమంత్‌కుమార్, వెల్లంకి కృష్ణకిషోర్, సీహెచ్ గణేష్, ఐటీసీ యూనిట్ హెడ్ సిద్దార్థా మొహంతి, హెచ్ ఆర్ హెడ్ శ్యామ్ కిరణ్, బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఐటీసీ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు కనకమెడల హరిప్రసాద్, స్థానిక సర్పంచ్ కోర్సా లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఆర్. దివ్య, తాళ్లూరి రాధాకృష్ణ, మాడపాటి ప్రకాష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఐటీసీ ఎంఎస్‌కే వాష్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో నూతన మరుగుదొడ్ల నిర్మాణం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామపంచాయతీ ఎంపీయుపీఎస్ పాఠశాలలో ఐటిసిఎంఎస్‌కే వాష్ ప్రోగ్రాం వారు నూతన మరుగుదొడ్లు నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని స్థానిక సర్పంచ్ కొరసా లక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎస్‌కే మేనేజర్ జయప్రకాష్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రభుత్వ పాఠశాలలకు ఐటీసీ ద్వారా మౌలిక సదుపాయాలు గుణాత్మక విద్యా సాదనకు నిరంతరం కృషి చేస్తున్నమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన పాఠశాలలో ఐటిసిఎంఎస్‌కే ఆధ్వర్యంలో నూతన టాయిలెట్స్ నిర్మించటం చాలా సంతోషమని అన్నారు. ఎమ్మెస్‌కే వాస్ ప్రోగ్రాం సైట్‌ఇంజనీర్ ఎం.సుబ్బయ్య మాట్లాడుతూ... నూతన టాయిలెట్స్ త్వరలో పూర్తిచేసి విద్యార్థులకు అంకితం చేస్తామని గ్రామస్తులకుహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరస లక్ష్మి, రాజకుమార్, నిర్మల, వెంకటేశ్వర్లు, సంధ్య, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీలో పలు కుటుంబాలు చేరికలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రజాఘోష బిజేపీ భరోసా రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల శక్తి కేంద్రాల్లో జరుగుతున్న సందర్భంగా భద్రాచలంలోని పాత మార్కెట్‌లో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి భద్రాచలం పట్టణ నాయకులు, స్థానిక వ్యాపారి శేణి శ్రీనివాస చక్రవర్తి త్రిబుల్ ఎక్స్‌ల ఆధ్వర్యంలో 10 కుటుంబాలు మంగళవారం బిజేపీలోకి చేరాయి. కేంద్రంలోని బిజేపీ ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులు అయ్యి వారు పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారిలో మాన్సింగ్, రాందేవ్, రాజీదాస్, ముఖేష్‌కుమార్, కమలేష్, రామకృష్ణముఖేష్, గోవర్ధన్‌సాయి, అయ్యప్పలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, శక్తి కేంద్ర ఇంచార్జ్ ఓబీసీ జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, కొంజర్ల ముక్తేశ్వరరావు, ఓబీసీ మోర్చా మండల అద్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బిజేవైఎం జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిల్, బిజేవైఎం మండల అధ్యక్షులు అన్నం హరీష్, గిరిజన మోర్చా మండల అద్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రుముచ్చు జయరాజు, దళిత మోర్చా మండల అధ్యక్షులు క్రాంతిబాబు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, గడ్డం శ్రీహరి, యాసారపు నాగమణి, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, పాండురంగాచారి, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్, సాయి, మణికంత, ఝాన్సీ, నాగమణి, రేపాక రఘుమాదేవి, తదితరులు పాల్గొన్నారు.




# తూతిక ప్రకాష్‌కు మోటర్ సైకిల్ బహుమతి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆధ్వర్యంలో ఎంపీ రవిచంద్ర భద్రాచలానికి చెందిన తూతిక ప్రకాష్‌కు మోటర్ సైకిల్ బహుమతిగా అందజేశారు. తూతిక ప్రకాష్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతోపాటు కరోనా సమయంలో సైకిల్‌పై తిరుగుతూ ప్రజలకు అవేర్‌నెస్ కల్పించినందుకుగాను టూవీలర్‌ను బహుమతిగా ఇవ్వడంతో మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా మోటర్ సైకిల్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బీఆర్ఎస్ మండల ప్రసిడెంట్ తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



## కుమ్మరిగూడెం క్రీడామైదానాన్ని అభివృద్ధిచేయాలి

అశ్వాపురం,ఫిబ్రవరి22,ప్రభాతవార్త.



అమ్మగారిపల్లి పంచాయతీలోని కుమ్మరిగూడెం క్రీడామైదానాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ బుధవారం పంచాయతీ పాలకవర్గసభ్యులు,గ్రామయువకులు తహశీల్దార్ ఎం.ఎ రాజు,ఎంపీడీఓ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.గత సంవత్సరం క్రీడామైదానానికి కేటాయించిన స్థలంలో యువకులు కబడ్డీ,వాలీబాల్,క్రికెట్,రన్నింగ్‌కు ఉపయోగించుకుంటుండగా,ఆ స్థలానికి గతంలోనే రాజీవ్‌సాగర్ ప్రాజెక్టు హయాంలో పరిహారం పొందిన రైతు తనభూమి తగ్గిందని క్రీడామైదానాన్ని కలుపుకోవడంతో వివాదం రగులుతోంది.తహశీల్దార్ అధికారికంగా కేటాయించిన స్థలాన్ని మొండికుంటకు చెందిన రైతు భూమి తగ్గిందనే నెపంతో మళ్ళీ ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు యువకులు తెలియజేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రీడామైదానాన్ని అభివృద్ధి చేయాలని పాలకవర్గసభ్యులు,యువకులు డిమాండ్ చేస్తున్నారు.మండల అధికారులకు వినతిపత్రం అందజేసిన వారిలో పాలకవర్గసభ్యులు పాయం దుర్గాప్రసాద్,గద్దల శ్రీనివాసరావు, పర్శిక రామారావు,వ్యవసాయ కార్యకసంఘం మండల కార్యదర్శి మోకాళ్ళ రమేష్,కుమ్మరిగూడెం యూత్ ఇర్పా మోహన్‌రావు, నాగరాజు, పాయం నవీన్,సతీష్,ఊకె సురేష్,ఇమ్మడి శ్రీనారాయణ వున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

అశ్వాపురం,ఫిబ్రవరి22,ప్రభాతవార్త.




మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఎస్సై సముద్రాల జీతేందర్ తెలిపారు.బుధవారం ఆయన పోలీసు సిబ్బందితో కలసి మొండికుంటలోని పెట్రోల్‌బంక్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదుచేశారు.ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ లక్ష్మణరావు,మహేష్,రాంబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాకు తేనీటి విందు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ నందు శ్రీదేవి మెడికల్ షాపు యాజమాని ముత్తంశెట్టి నాగేశ్వరరావు ఇంట్లో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపు అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:



సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ పొందిన మహిళల సౌజన్యంతో బుధవారం మండలంలోని సంతోష్‌నగర్‌లో గల బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు క్వింటా బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్ పాల్గొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్య శిక్షణలో భాగంగా ఉచితంగా శిక్షణ పొందిన మహిళలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు యశోద, ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, షాకీరా, నాసర్ పాషా, కాటబోయిన రమా, శైలజా, ప్రవళిక, జ్యోతి, శ్రీలక్ష్మి, సౌమ్య, శైలజా, లక్ష్మీ, రాణి, సుధా, మౌనిక, ప్రియాంక, అనిత, కవిత, రమణ, దివ్య, మానసా, పాఠశాల నిర్వాహకులు బి.జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటం

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామారాజు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:



అవినీతి, అరాచక కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు బీజేపీ పోరాటం ఆగదని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామారాజు అన్నారు. ఆయన బుధవారం మండలంలోని తిర్లాపురం గ్రామంలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ సీఎం కేసీఆర్ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. దేశంలో బీజేపీ 2వసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోదీ అవినీతి రహితపాలనను అందిస్తున్నారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఖచ్చితంగా బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పే తప్పుడు మాటలను అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సరైన సమయంలో కేసీఆర్‌కు ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. తొలుత బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పథకాల గురించి ప్రజలకు స్ట్రీట్ మీటింగ్‌ల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, మునిగెల సుజాత, కొండి ప్రభాకర్, పల్లపు సురేష్‌బాబు, బిక్షపతి, మీసాల దుర్గారావు, సాంబశివరావు, కొండయ్య, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ రేగా పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం సమితి సింగారం గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పినపాక నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎన్‌సీఆర్టీ బృందం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22: మణుగూరు మండలంలో బుధవారం రాష్ట్ర స్థాయి ఎన్‌సీఆర్టీ కో ఆర్డినేటర్ కె.శ్రీధరావారిలు, ఎఫ్ఎల్ఎన్ స్టేట్ వనరుల బృందం సభ్యులు వివి కోటేశ్వరరావు, ఎస్.రాజశేఖర్‌లు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత మండలంలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా రికార్డులను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామానుజవరంలో పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో సులభంగా రాసేందుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి జి.నాగశ్రీ, హెచ్ఎం డి.రామిరెడ్డి, ఎన్.నర్సింహారావు పాల్గొన్నారు.



# మండల ఏర్పాటు కోసం మరింత ఉద్యమం



ఇల్లెందు, ప్రభాతవార్త : కొమరారం మండల కేంద్రంగా, ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు బుధవారానికి 22 రోజులకు చేరింది. ఈ దీక్షలో పోచారం గ్రామ మహిళలు కోడి సుజాత, బుర్ర ఉపేంద్ర, బొల్లం సుభద్ర, బొల్లం ఉత్తరమ్మ, బానోత్ ఉష, భూక్య విజయ, జర్పుల పున్నమ్మ, తుడుం లోఖ్య, చందావత్ గోరి, గుగులోతు సునీత, ధరావత్ పార్వతి, భూక్య జయ, బానోత్ సాలుకులు దీక్షలో కూర్చున్నారు. ఉప సర్పంచి కాంపాటి ప్రసాద్ అధ్యక్షత వహించగా, కొమరారం సర్పంచి నాలి కృష్ణవేణి, అనుగోజు విజయ, దేవకి విజయలక్ష్మి, సపోర్ట్ బుజ్జి, బి.పాషా అఫ్జల్, బి.జైనాబి, ఎస్కే సర్వర్‌బి, ఎస్‌కె షహనా, ఎస్‌కె వహిదాను, బాదావత్ విజయ, కాంపాటి మైసమ్మలు దీక్షలో కూర్చున్న వారికి పూలదండలు వేసి దీక్షల్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజాపంథా జిల్లా నాయకులు నాయిని రాజు మాట్లాడుతూ ఇల్లెందును జిల్లా చేయాల్సిన అవసరం ఉందని, ఇల్లెందును బొందలగడ్డగా మార్చేసి దేశానికికే సిరులందించిన ఘనత ఉందని, తన గుండెను గాయంగా మార్చి నల్లధనాన్ని దేశానికి ఇచ్చినటు వంటి ఘనత ఇల్లెందుకు ఉందని ఇలాంటి ఇల్లెందును కనీసం రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించలేదని విమర్శించారు. ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా, కొమరారాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోరం ముత్తక్క, బుర్ర రాఘవులు, చందావత్ బాలు, వెలుగు శాంతారావు, కుంజ సమ్మయ్య, లక్ష్మణ్, పల్లె రాములు, దేవా పాల్గొన్నారు.

# ప్రపంచ ఆలోచన దినోత్సవం నిర్వహణ





ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు పట్టణంలోని సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ ఉద్యమ నిర్మాత బేడేన్ పావెల్ జయంతి వేడుకలు (వరల్డ్ తింకింగ్ డే)ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి జీఎం పంజాల శ్రీనివాసు స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించారు. పావెల్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో సైనికులు ఏ విధంగా రేయింబవళ్ల శ్రమిస్తారో, స్కౌట్స్ అండ్ గైడ్స్ సమాజంలోని రుగ్మతలను నిర్మూలించేందుకు కృషి చేయాలని, క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయభావాలు, పెంపొందించుకొని బాలభటులుగా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తర్వాత బాలభటులు రూపొందించిన గైడ్స్ ప్రదర్శించిన సాహస ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ జి.శ్రీహరి, కె.సాయి స్వరూప్, ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు, స్కౌట్స్ మాస్టర్ సంగాల సుధాకర్, గైడ్ కెప్టెన్ మేరి, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల బృందాన్ని అభినందించిన నవీన్ మిట్టల్



ఇల్లెందు, ప్రభాతవార్త : రాష్ట్ర కమీషనర్ ఆఫ్ సీసీఈ నవీన్ మిట్టల్ ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు. బుధవారం ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ పి.పద్మ ఆధ్వర్యంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ ఎస్.ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.బింధుశ్రీ, ఐక్యూఏసీ సభ్యుడు ఎం.పిచ్చయ్యలు కళాశాల న్యాక్ ద్వారా బి+ గ్రేడ్‌ను సాధించిన సందర్భంగా కమీషనర్ ఆఫ్ సీసీఈని కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రిన్సిపాల్‌ను, అధ్యాపక బృందాన్ని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ముందుందుకు కొనసాగాలని తెలిపారు. న్యాక్ టీం సందర్శన అనంతరం కళాశాల సీజీపీఏ 2.63 పాయింట్లను సాధించి బి+ గ్రేడ్ పొందినట్లు కమీషనర్‌కు వివరించారు. కళాశాలలో ఫిట్‌నెస్ సెంటర్, జిమ్, ఆర్వో ప్లాంటు, టాస్క్ సెంటర్, వర్చువల్ క్లాస్‌రూం, లైబ్రరీచ ఉన్నతమైన సైన్స్ ప్రయోగశాలలు ఉండటం వలనే బి+ గ్రేడ్‌ను సాధించామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ విజయం ఏ ఒక్కరిది కాదని, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమిష్టి కృషి వలన మంచి గ్రేడ్‌ను సాధించామని తెలిపారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అందజేసిన ఆర్థిక సహాయం, సీపీడీసీ సభ్యులు అందించిన సహకారం, పూర్వ విద్యార్థుల సమ్మేళనం అందజేసిన తోడ్పాటు ఎనలేనిదని, విలువ కట్టలేనిదని ప్రిన్సిపాల్ తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలు నన్నే గెలిపించాలి

## -ముల్కలపల్లి సభలో ఎమ్మెల్యే రెడ్యానాయక్



డోర్నకల్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: ఈ ప్రాంతంలోనే గత కొన్ని సంవత్సరాలుగా తాను చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు ప్రజాప్రతినిధిగా తనను గెలిపిస్తున్నారని ఈసారి కూడా నన్నే గెలిపించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ, గ్రంథాలయ ప్రారంభం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న గ్రామీణ ప్రాంతాల్లో క్రీడామైదానాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. క్రీడామైదానంలో జిమ్ము ఏర్పాటుకు 5లక్షల నిధులు మంజూరి చేయడం జరుగుతుందని గ్రామంలో ఉన్న గంగమ్మ దేవాలయం వద్ద వీధిలైట్లు, చేతిపంపు ఏర్పాటుకు రూ.3లక్షలు మంజూరి చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో మహిళలకు ఉపాధి కోసం కుట్టుమిషన్‌లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కమలరామనాథం, సర్పంచ్ రాంప్రసాద్, ఎంపిటిసి నాగమణి, మధు, మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, తహశీల్దార్ స్వాతిబిందు, ఎంపిడీవో అపర్ణ, మండల పంచాయతీ అధికారి మున్వర్, పిఆర్ఏఇ మహేష్,హరిష్,హేమావతి తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

## మండలంలో ఎమ్మెల్యే హరిప్రియ విస్తృత పర్యటన



టేకులపల్లి, ప్రభాతవార్త: మండంలోని ఇటీవల పలువురురు అనారోగ్యంతో మృతి చెందడంతో ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ బుధవారం పరామర్శించారు.పూల మాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బానోత్ రామనాయక్,జాటోత్ నరేష్ నాయక్, నాగేందర్, రవీందర్, ఆంతోటి రాకేష్, కాలే అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అత్యాచారాలు జరగకుండా అవగాహన



టేకులపల్లి, ప్రభాతవార్త: గ్రామాలలో బాల్య వివాహాలు, అత్యాచారాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఏసీడీపీఓ అరుణ కుమారి, జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్‌కుమార్‌లు అన్నారు. బుధవారం సీడీపీవో మంగతారా అధ్యక్షతన జరిగిన అంగన్‌వాడీ టీచర్స్ ప్రాజెక్టు సమావేశంలో మాట్లాడారు.ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లలో ఆరోగ్య లక్ష్మి మెను పాటించాలని,ప్రీ స్కూల్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని, పిల్లల తల్లిదండ్రులతో ప్రేమ అప్యాయతలతో కలిసిమెలిసి ఉండాలన్నారు. గ్రామాలలో ఎవరైన వృద్ధులు అనాధలు వదిలేసిన వాళ్లు ఉంటే సఖి సెంటర్‌కు ఫిర్యాదు చేయాలని, గృహహింసకు గురి అవుతున్న గృహినిలు అత్తమామల ఒత్తిడి, భర్తతో ఉన్న తగాదాలు ఉంటే కౌన్సిలింగ్ ఇచ్చి వారికి ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తామని సూచించారు. కార్యక్రమంలో వన్ స్టాఫ్ సెంటర్ అడ్మిన్ సుభాష్‌శ్రీ, కౌన్సిలర్ రూపా, ఐసిపిఎస్ జిల్లా లేవెల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లీగల్ అడ్వైజర్ శివకుమార్, సూపర్ వైజర్ కే. అనురాధ, కె. సక్కుబాయి, జి. లక్ష్మి, యశోదమ్మ, విజయకుమారి, నిర్మల, స్వరాజ్యలక్ష్మి, పోషణ అభియాన్ బీసీ నాగిరెడ్డి , అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



టేకులపల్లి,ప్రభాతవార్త: అంగన్‌వాడీ టీచర్లు, మినీ టీచర్లు, ఆయాలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం మార్చి 1న మండల కేంద్రంలో, 2,3 తేది ఆలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జిలకర పద్మ పిలుపు నిచ్చారు. బుధవారం మార్కెట్ యార్డులో జరిగిన టేకులపల్లి, గుం డాల, ఆళ్లపల్లి మండలాల కార్యకర్తలు, టీచర్ల సమావేశంలో మాట్లా డారు. తెలంగాణ ప్రభుత్వం వర్కర్స్ పదం బాగా లేదని టీచర్ అని పేరు పెట్టారు కానీ టీచర్స్‌కు వర్తించేటటువంటి ఏ ఒక్క సౌకర్యం, ఉద్యోగ భద్రత,ఈఎస్ఐ, పిఎఫ్,రిటైర్మెంట్, కనీస వేతనాలు కూడా అమలు చేయట్లేదన్నారు. తదితర సమస్యల పరిష్కారానికై మార్చి నెలలో రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీఐటియు జిల్లా నేత అబ్దుల్ నబి, శకుంతల, సారమ్మ, జయశ్రీ, రాజేశ్వరి, కౌసల్య, సుశీల, జయసుధ, అనసూర్య, భద్రమ్మ పాల్గొన్నారు.

## జోడో యాత్రకు సంఘీభావంగా పాదయాత్ర



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): టిపిసిసి సభ్యులు జేష్ట సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్రకు సంఘీభావంగా అశ్వారావుపేటలో బుధవారం పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నున్న రామకృష్ణ, గాదె చెన్నారావులు పాల్గొనగా పట్టణ పురవీధుల్లో ముమ్మరంగా పాదయాత్ర చేసి కాంగ్రెస్ చేపట్టబోయే పథకాలను ప్రజలందరికి వివరించారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగేంద్రరావు, కాకర్ల సోమేశ్వరావు, సత్యనారాయణ, పార్థ సారధి, రాజా ప్రసాద్, రాంబాబు, అనిల్ కృష్ణ, మంగారావు, శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు ఆదివాసీ సేన ఆధ్వర్యంలో వినతి




అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): ఏజెన్సీ లో ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివాసీ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ విల్సన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సేన జిల్లా కమిటి సభ్యులు బేతి రమేష్ మాట్లాడుతూ మండలంలోని వాగొడ్డుగూడెం, ఆసుపాక అటవీ భూముల్లో పొజిషన్‌లో ఉన్న కూడా నాట్ ఇన్ పొజిషన్ అని చూపిస్తూ సర్వే చేయకుండా కాలయాపన చేస్తూ చట్ట విరుద్ధంగా అధికారులు పనిచేశారని అన్నారు. ఆదివాసీలపై అటవీ అధికారుల దౌర్జన్యం నశించాలని అన్నారు. మండలంలో ఆదివాసీలను రకరకాల పేరుతో మోసం చేస్తున్నారని వారి పట్ల కూడా అప్రమత్తతో ఉండాలని, ఏజెన్సీ చట్టాల అమలుపట్ల అదికారులు చిత్తశుద్ధి నిరూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతి రమేష్, కణితి వెంకటేష్, కురసం బాబూరావు, రమేష్, చుక్కమ్మ, కుమారి, సీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రజాపంథా మొదటి ఆవిర్భావ దినోత్సవాలు



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సిపిఐఎంఎల్ ప్రజాపంథా మొదటి ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆవిర్భావం దేశ విప్లవోద్యమ చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించబోతుందని అన్నారు. పలు గ్రామాల్లో జెండా ఎగుర వేసి ఆవిర్భావ వేడుక కార్యక్రమాలు, సభలు జరిపారు. ఈకార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, ధర్మోలు శ్రీరాములు, కారం మల్లేష్, వండ ముత్యాలు, అర్జున్, బాడిస లక్ష్మణరావు, గొంది లక్ష్మణరావు, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ



దమ్మపేట, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో బుధవారం మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఎంపిపి సోయం ప్రసాద్ ప్రారంభించారు. కాగా పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు ఆధ్వర్యంలో ఈ మందు జీవాలకు వేసి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ వరకూ ఈ కార్యక్రమం మండలంలో ఉచితంగా నట్టల నివారణ మందు వేయడం జరుగుతుందని పాడి రైతులు గమనించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మడకం సుశీల, జూపల్లి ఉపేంద్రబాబు, మడకం రాజేష్, కాసాని నాగప్రసాద్, పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఉసిర్లగూడెంలో బిజెపి ప్రజా గోస -బిజెపి భరోసా కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ఉసిర్లగూడెం గ్రామంలో ప్రజా గోస బిజెపి భరోసా కార క్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో బిజెపి నాయకులు గ్రామంలో ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి కూలీల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ నాయకులు అమర్ సింగ్ పవార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కెసిఆర్ పేర్లు మార్చి తమ పథకాలుగా చెప్పుకొని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. కేంద్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇజిఎస్ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శలు గుపి ్పంచారు. ఈ క్రమంలో బిజెపి అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు భూక్యా ప్రసాదరావు, మెట్ట వెంకటేష్, బండారు చంద్రశేఖర్, నైనారపు రాజేష్, మెట్ట రాజేష్, నరేష్, ఎస్‌విటి కొండ, చలా నిరంజన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ప్రజాఘోష కార్యక్రమం

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త): దుమ్ముగూడెం మండల భారతీయ పార్టీ అధ్యక్షుడు తెల్లం శేఖర్ ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం గ్రామంలో బిజేపీ ప్రజాఘోష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శక్తి కేంద్రం ఇంచార్జ్ కాగితాల త్రినాధరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల బడుగు, బలహీన వర్గాలు, పేదలు, తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలోని బూత్ నెంబర్ 96,97,98లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోడు భూములపై ఆదివాసీలకు హక్కు లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చెప్పడం దుర్మార్గమైన చర్య అని ఆయన దుయ్యబట్టారు. అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు, పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని బిజేపి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో చర్ల మండల అధ్యక్షుడు నక్కా కన్నారావు, మండల ప్రధాన కార్యదర్శి కుర్సం వసంతరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తెల్లం చలపతి, సోషల్‌మీడియా కన్వీనర్ కాక రాంబాబు, బూత్ అధ్యక్షుడు పూనెం రాము, నవలం నగేష్, సున్నం శ్రీనివాస్, సున్నం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త): మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పుల్లారెడ్డి విద్యార్థినిలతో మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మలేరియా, డెంగ్యూ జ్వరాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు వివరించారు. జలుబు, దగ్గు, చర్మ వ్యాధులు ఉన్న 126 మంది విద్యార్థినిలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం డీ.నాగమణి, హెల్త్ అసిస్టెంట్‌లు మామిడి గంగాధర్, ఏఎన్ఎంలు అనిత, వార్డెన్ పాలిని, తదితరులు పాల్గొన్నారు.




## కెసిఆర్ పాలనలో మోసపోయిన ప్రజలు




దమ్మపేట, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): నీళ్ళు, నిధులు, నియామకాలకై పోరాడిన ప్రజలు తెలంగాణ వచ్చిన తరువాత కెసిఆర్ పాలనలో మోసపోయారని నియోజకవర్గ బిజెపి పాలక్ అమర్‌సింగ్ పవర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. మడివి రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కెసిఆర్ అసమర్థ పాలనతో రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు, మహిళలపై దాడులు పెరిగాయన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ఘనవిజయం సాధిస్తుందని, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాదరావు, మండల అధ్యక్షులు దారా నాగేశ్వరావు, గొట్టిపుల్ల దుర్గ శ్రీనివాస్, ఉడతనేని విశ్వేశ్వరరావు, వాసం పోలయ్య, బాలాజీ, పల్లపు వెంకటేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రజాపంథా ఆవిర్భావ వేడుక




దమ్మపేట, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించిన అనంతరం డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు విప్లవోద్యమం ఆరంభమై 103 ఏళ్ళు అవుతుందని అన్నారు. సోషలిస్టు సమాజ స్వప్నం నెరవేరాలని, దోపిడీ సమాజం పోవాలని జరిగిన ఉద్యమంలో వేలాదిమంది తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారని అన్నారు. ప్రజా ఉద్యమాలు వర్గ పోరాటాల వెల్లువలతోనే అంతిమంగా సాయుధ పోరాటం ద్వారానే ఈ వ్యవస్థను మార్చుటకు ప్రతి ఒక్కరూ చైతన్యంతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడెం దుర్గమ్మ, కాక వెంకటేష్, కుర్సం ముత్యాలరావు, బండి ఆదినారాయణ, తామా రాముడు, చాపా ముత్యాలరావు, వాడె జయ, సున్నం లక్ష్మి, కోర్స శ్రీను, పాపారావు, నగేష్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి -ఆదివాసీ సంక్షేమ పరిషత్

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త): మండల పరిధిలోని దబ్బనూతుల కొత్తూరు గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుర్సం కృష్ణమూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం దబ్బనూతుల కొత్తూరు గ్రామంలోని బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూరి ఇళ్ళులో ఉన్న సుమారు 20 క్వింటాల పత్తి, డబ్బులు, వస్తువులు, అగ్నిప్రమాదంలో కాలిపోయాయని, సర్వం కోల్పోయి నిరాశ్రయులైన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రద్దయిన రైళ్లను పునరుద్ధరించాలి

## -మణుగూరు రైలును కారేపల్లిలో ఆపాలి

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22

సికింద్రాబాద్ నుండి మణుగూరుకు నడిచే సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను కారేపల్లి జంక్షన్‌లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావుకు సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేసారు. సికింద్రాబాద్-కొత్తగూడెం మార్గాల మధ్య నడిచే రద్దయిన రైళ్లను పునరుద్ధరించటంతోపాటు వంద గ్రామాలకు ఉపయోగపడే కారేపల్లి రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని ఎంపిని కోరారు. గతంలో మణుగూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను కారేపల్లి స్టేషన్‌లో నిలుపుదల చేయడంతో ఎంతో ఉపయోగకరంగా ఉండేదన్నారు కరోనా సమయంలో పలు రైళ్లను రద్దు చేసిన క్రమంలో ప్రజలకు హైదరాబాద్ వెళ్లేందుకు తీవ్ర అసౌకర్యం ఏర్పడిందన్నారు. సికింద్రాబాద్



వెళ్లిన ప్రయాణీకులు కారేపల్లి చేరుకోవడానికి ఇబ్బందులు పడుతుండగా రైల్వే అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఎంపికి తెలిపారు. వినతిపత్రాన్ని పరిశీలించిన ఎంపి సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఖమ్మం ఎంపి కార్యాలయానికి రావాలని పూర్తి వివరాలు వివరించాలని సురేందర్‌రెడ్డిని కోరారు.




# రహదారి మరమ్మత్తులు, డిఎల్‌ఎంటి ఫండ్ మంజూరు చేయండి

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22

మాదారం-కారేపల్లి గ్రామాల మధ్యగల బిటి రహదారి మరమ్మత్తులు చేయాలని మాదారం మైన్స్‌కు సంబంధించి డిఎల్‌ఎంటి నిధులు కేటాయించాలని కోరుతూ మాదారం ఎంపిటిసి దంపతులు బాగం రూపా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నేతలు బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కు వినతిపత్రం అందజేసారు. మాదారం మైన్స్ నుండి ఇటీవల జిల్లా కలెక్టరేట్ భవన సముదాయానికి మరం తోలకాలు జరిగిన క్రమంలో బిటి రహదారి దెబ్బతిన్నదని వాటికి మరమ్మత్తులు చేయాలని కోరారు అదేవిధంగా బుగ్గవాగుపై హైలెవల్ వంతెన ఏర్పాటుతోపాటు



తరచుగా రైల్వే గేటు పడుతుండటంతో జరుగుతున్న ఇబ్బందులను తొలగించాలని, అండర్ బ్రిడ్జి మంజూరి చేయాలని కోరారు. మాదారం గ్రామ పంచాయతీకి సంబంధించి పలు అబివృద్ధి పనులకు డిఎంఎల్‌టి ఫండ్‌ను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు దీనికి సంబందించి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలో వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎంఎల్సి తాతా మధుసూదన్, మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, బాగం నాగేశ్వరరావు, తన్నీరు శేఖర్, వడ్డె వెంకటేశ్వర్లు, తన్నీరు మధుసూధన్‌రావు, కాసాని లక్ష్మీనారాయణ, బానోతు కుమార్, మర్సకట్లరోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోండి



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22

కంటి వెలుగు కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న శిబిరాలలో కంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు వైద్యపరీక్షలు చేయించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ భద్రయ్య , సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ అన్నారు. సింగరేణి మండలం బాగ్యనగర్ తండాలో బుధవారం కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్యశిబిరంలో పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి కళ్లద్దాలను అందజేసారు. ఈ సందర్బంగా సిహెచ్ఓ మాట్లాడుతూ భాగ్యనగర్‌తండా పంచాయతీలో 2200 మందికిగాను 1900 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఈనెల 27వరకు కంటి వైద్య శిబిరం ఉంటుందని కంటి సమస్యలు ఎదుర్కోంటున్నవారు వైద్యశిబిరానికి రావాల్సిందిగా కోరారు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోడు ఇవ్వడమే కాకుండా మందులను అందజేస్తున్నామన్నారు. గ్రామాలలో పలువురు వైద్యశిబిరానికి రావడం కష్టతరంగా మారుతుందని తెలుపుతూ వారి కోసం ప్రత్యేకంగా అదనపు సమయాన్ని కూడా కేటాయిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రంజిత్, రవీందర్, ఉదయ్, ఎఎన్ఎం సుశీల, లీలాబాయి, అంగన్వాడీ టీచర్లు సరిత, సుజాత తదితరులు పాల్గొన్నారు

# శిబిరానికి మంచి స్పందన: కంటి వైద్య నిపుణులు మాధురి

వైరా, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సాయిబాబా మందిరం దగ్గర ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ఉచిత కంటి వెలుగు వైద్యశిబిరానికి మంచి స్పందన లభిస్తుందని కంటి వైద్యనిపుణులు ఆప్తొల్మిక్ పెద్దప్రోలు మాధురి తెలిపారు. కంటి వైద్యశిబిరానికి ఆధార్‌కార్డుతో డేటా నమోదు చేసిన అనంతరం కంటి పరీక్షలు నిర్వహించి దూర దృష్టికి దగ్గర దృష్టికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్ళు అందిస్తామని ఆమె తెలిపారు. 5,6 వార్డు ప్రజలకు ఈ శిబిరం నుండే కంటి పరీక్షలు



నిర్వహిస్తామని మాధురి తెలిపారు. 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో 620 మందికి వారి చొరవతో ఇప్పటివరకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు, మందులు అందజేశామని తెలిపారు. 6వ వార్డు ప్రజలు కూడా3 23వ తారీఖు నుండి ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తామని, ప్రతిఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని, శిబిరాన్ని విజయవంతం చేయాలని కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.అనుదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి.ఉదయలక్ష్మి, షేక్ మారేబాబు, డేటా ఎంట్రీ ఆఫీసర్ షేక్ ఇరషదు, ఏఎన్ఎం శ్రీలత, రవి, ఆర్‌పి నాగమణి, ఆశా వర్కర్లు హైమావతి, మహేశ్వరి ప్రమీల రాణి, దీప, రేణుక, అటెండర్ కుమార్, లయన్స్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, రంగా సత్యనారాయణ, చింతలపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలను పరామర్శించిన ఉమాశంకర్

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22



మండల బిఆర్ఎస్‌పార్టీ ఉపాధ్యక్షురాలు వప్పుల నిర్మలను బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ పరామర్శించారు. ఇటీవల కేసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో రహదారి మార్గంపై పడిపోగా కాలుకు ఫ్యాక్చర్ అయింది. ఈ విషయం తెలుసుకున్న మండల నేతలు ఆమెను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మర్సకట్ల రోశయ్య, బానోతు కుమార్ పాల్గొన్నారు.

# ట్విన్స్‌డే సందర్భంగా వీధి బాలలకు విందు భోజనం

వైరా, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

అంతర్జాతీయ కవలలు దినోత్సవం(ట్విన్స్‌డే) నాడు జన్మించిన మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుడిమెట్ల వెంకటరోహన్, గుడిమెట్ల వెంకట రోషన్ పుట్టినరోజు సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ వడవద గుడారాలు వేసుకొని బిక్షాటన చేస్తూ జీవిసునతన్న కుటుంబాలకు చెందిన బాలలకు స్థానిక శబరి రెస్టారెంట్ నందు విందు భోజనం పెట్టించారు. బుధవారం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత తన ట్విన్ కుమారుల పుట్టినరోజు వినూత్నంగా ఆలోచించి బిక్షాటన చేసి జీవించే కుటుంబాల వద్దకు వెళ్లి



వారి పిల్లలను తన వెంట రెస్టారెంట్‌కు తీసుకెళ్లి చికెన్ బిర్యానీతో విందు భోజనం పెట్టించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అన్ని బాధల కంటే ఆకలి బాధ చాలా భయంకరమైందని, పౌష్టికాహార లోపాలతో బాధపడుతున్న పిల్లలకు ఒక్కపూటైనా కడుపునిండా మంచి భోజనం పెట్టించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బిక్షాటన చేసుకుంటూ జీవించే పిల్లలకు రెస్టారెంట్‌లకు వెళ్లి తినే స్థోమత, అవకాశం ఉండదని, వారిని రెస్టారెంట్‌కు తీసుకెళ్లి తినిపించడం వలన పిల్లలు చాలా ఆనందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, సభ్యులు కంభంపాటి సత్యనారాయణ, ఈలప్రోలు ప్రశాంత్, నల్లబోతుల వెంకటేష్, ఆవుల జోసెఫ్, ఆవుల ఆరాధ్య, నల్లబోతుల జాషువ, ఆవుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల25 నుండి వైరాలో క్రికెట్ టోర్నమెంట్

వైరా, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ వైరాలో ఛత్రపతి శివాజి జయంతిని పురస్కరించుకొని బిజెవైఎం ఖమ్మం జిల్లా ఇంచార్జి ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి వైరా పాత తండా నందు క్రికెట్ పోటీలు నిర్వహించబడునని రవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బిజెవైఎం ఖమ్మం జిల్లా ఇంచార్జి మోహన్‌నాయక్, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు భానుప్రకాష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.30016లు, ద్వితీయ బహుమతి రూ.20016లు, తృతీయ బహుమతి రూ.10016లు ఇవ్వబడునని, మ్యాచ్ నిబంధనలను మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్ బహుమతులు కలదని, నాకౌట్ పద్ధతిలో నిర్వహించబడునని అన్నారు.

# ఎలమందకు నివాళి అర్పించిన మదన్‌లాల్

వైరా, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బిసి కాలనీలో నంద్యాల ఎలమంద అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి ఎలమంద భౌతికకాయం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎలమంద కొడుకు నంద్యాల రవిని మదన్‌లాల్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో



మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, పాముల వెంకటేశ్వర్లు, మదువల్లి కృష్ణ, నల్లబోలు వెంకటరెడ్డి, వల్లెపు రాము, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మతోట నర్సింహారావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

## రూ.31 లక్షల విలువైన సీఎంఆర్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే

**సత్తుపల్లి, ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్నటువంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. బుధవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 60 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.31 లక్షల 67 వేల చెక్కులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల కోసం ప్రవేశ పెడుతున్నటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా,వృద్దాప్య పింఛన్లు తదితర సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని, ఇట్టి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సత్తుపల్లిలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా పట్టణంలో నూతనంగా 100 పడకల భవనం నిర్మాణం పూర్తి అవతుందని, త్వరలోనే అందుబాటులోకి తీసుకున్నారనున్నట్లు



తెలిపారు. ప్రభుత్వం ప్రయోగాత్మకంగా కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించి కంటి చూపుకు నోచుకోనటువంటి పేదలకు, వృద్దులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించి అవసరమైనటు వంటి వారికి ఉచితంగా కళ్ళ జోళ్ల పంపిణీ కూడా చేయడం జరుగుతుందని, ఇటువంటి ప్రయోగాత్మకమైన పథకాలు ప్రవేశ పెట్టిన సీఎం కేసీఆర్కు మనమంతా అండగా నిలబడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎంపీపీలు దొడ్డా హైమావతి శంకర్రావు, పగుట్ల వెంకటేశ్వర్రావు తదితరులు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, బీఆర్ఎస్



పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె. రఫీ, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు వీరపనేని రాధిక బాబి, మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలీ, షేక్. చాంద్పాషా, మల్లూరు పద్మావతి, ఎం. భవానీ శ్రీను, అద్దంకి అనీల్, రఘు, ఎస్ఎస్ఎస్ పాలెం సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంచర్ల నాగేశ్వరరావు, పెద్ది రాజు, పాలకురిన,కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.




## నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)** మండల పరిధిలోని చండ్రుపట్ల గ్రామానికి చెందిన ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు తండ్రి, మాజీ సర్పంచ్ కాటంనేని నాగయ్య ఇటీవల మృతిచెందగా బుధవారం జరిగిన వారి దశదిన కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై కాటంనేని నాగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**కల్లూరు, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)** మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన మేకల ప్రభాకరరావు (35) బుధవారం మధ్యాహ్నం తన ఇంట్లో ఫ్యాన్కు ఉరివేసుకుని మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య అమల, ఒక పాప ఉన్నారు. పోలీస్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**పెనుబల్లి, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)** పెనుబల్లి మండలానికి చెందినటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు రూ.3,27,500/-లు విలువగల చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్లో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సండ్ర సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వారికి ఎమ్మెల్యే సండ్ర తన సహకారంతో చెక్కులను మంజూరు చేయించి వారి చేతికందించారు. క్షత్రియ (బ్రహ్మలకుంట) రూ. 35 వేలు, లక్ష్మణ (ముత్తగూడెం) రూ. 85 వేలు, అనురాధ (పాత కారాయిగూడెం) రూ. 10 వేలు, అప్పయ్య (పాత కారాయిగూడెం) రూ. 10 వేలు, సర్వమ్మ (టేకులపల్లి) రూ. 55 వేలు, నరసమ్మ (తాళ్ళపెంట) రూ. 22,500లు, శ్రీనివాసరావు (ఎడ్ల బంజర్) రూ. 20 వేలు మొత్తం రూ. 3,27,500 విలువగల చెక్కులను ఎమ్మెల్యే



వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు పంపిణి



**కల్లూరు, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)** కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామంలో గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని జట్పీటీసీ కట్టా అజయ్కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, సర్పంచ్ దేవరపల్లి అరుణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పశువైద్యాధికారి ఆధ్వర్యంలో లింగాల, చంద్రుపట్ల, రఘునాథబంజర్ గ్రామాల్లోని మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు త్రాగించినట్లు తెలిపారు.2552 గొర్రెలకు, 420 మేకలకు మొత్తం 2972 జీవాలకు నట్టల నివారణ మందు త్రాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్రీనివాసరావు, రాధాకృష్ణ, రామకృష్ణ, శ్రీను, నయీమ్పాషా, గోపాలమిత్రులు ఖమ్మంపాటి అప్పారావు, రవికుమార్, శివకృష్ణ, విజయ్కుమార్, బి. వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, గోపి, కోటేశ్వరరావు, రమేష్, భాస్కర్, కృష్ణ ప్రసాద్, మాధవి, కందిమళ్ళ విజయభాస్కరరావు, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ఇండియన్ ఐకాన్ పురస్కారం అందుకున్న గొల్లమందల పద్మ



**తల్లాడ, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)** ఉత్తమ సేవకురాలు గొల్లమందల పద్మకి ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డు వరించింది. ఆమె సేవలను గుర్తించి ఫిబ్రవరి 20వ తేదీన ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డును ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ రవీంద్ర భారత్లో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవార్డును పద్మకి అందజేశారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ హనుమండ్ల నాగరాజు, సభాధ్యక్షుడు టీవి అశోక్కుమార్, సిని హీరో రాజ్కాంత్, డాక్టర్ అనిత మోహన్దాస్, మంజుల గౌర్, డాక్టర్ హనుమంతరావు, దాసి శివదాస్, గాయకులు ప్రణయ్ కుమార్, భద్రకాళి, దేవస్థానం ఈఓ. శశిభారతి, పగిడిపాటి రాజు తదితరులున్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణి



**తల్లాడ, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)** తల్లాడ మండలానికి చెందిన 18 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు మంజూరైన రూ. 8,45,000/-ల విలువగల చెక్కులను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, కుర్నవల్లి ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య, సత్తుపల్లి నియోజకవర్గ బిసి సెల్ నాయకులు కోడూరి వీరకృష్ణ, కుర్నవల్లి బీఆర్ఎస్ గ్రామ నాయకులు ఐలూరి శివారెడ్డి, తల్లాడ మండల సోషల్ మీడియా మండల అధ్యక్షులు దూపాటి నరేష్రాజు తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశాలను సందర్శించిన విద్యార్థులు

**కామేపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ,తరగతి విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయుడు పెసర ప్రభాకర్రెడ్డి సారధ్యంలోముచ్చర్ల ప్రభుత్వ పశువైద్యశాలను క్షేత్రస్థాయిలో బుధవారం సందర్శించారు.జంతువుల నుండి ఆహారోత్పత్తి,కృతిమ గర్భధారణ పద్ధతుల వలన కలిగే లాభాలు ఎదకు వచ్చిన పశువుల లక్షణాలు,వీర్యాన్ని నిల్వచేసేపద్ధతులు,పరికరాలు ,పాడి పరిశ్రమ అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా పశువైద్యశాలను సందర్శించడం జరిగింది.

ఆయా అంశాలపై డాక్టర్ గోపికృష్ణ ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.ప్రతి అంశాన్ని క్షుణంగా వివరించారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు కూడా డాక్టర్ తెలియజేశారు.విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించడం,సైన్స్ పై విద్యార్థులకు మక్కువను పెంచడం కొరకు క్షేత్ర సందర్శన చేయడం జరిగిందని సైన్స్ ఉపాధ్యాయుడు ప్రభాకర్రెడ్డి స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి తుమ్మల పరామర్శలు



**కల్లూరు, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)** మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయితీ పరిధిలో ఇటీవల మృతిచెందిన వల్లభనేని శ్రీనివాసరావు కుటుంబాన్ని, కాటంనేని వెంకటేశ్వరావు మాతృమూర్తి మృతిచెందగా వారి కుటుంబాలను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు బుధవారం పరామర్శించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాబిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ఎమ్మెల్యే కందాళ ధ్యేయం: బ్రహ్మయ్య



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:* కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ది, సంక్షేమమే పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ధ్యేయమని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. బుధవారం గువ్వలగూడెం గ్రామం లోని దళిత కాలనీ నందు ముత్యాలమ్మతల్లి దేవాలయం నిర్మాణానికి గాను ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి పంపిన రూ.2లక్షలను దేవాలయం నిర్మాణ కమిటీకి ఆయన అందచేసారు. ఈ సందర్బంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రతి కులానికి, మతానికి చెందిన వారు అడిగిందే తడవుగా ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి తన వంతు బాధ్యతగా విరాళాల రూపంలో తగిన ఆర్థిక సహకారాను అందిస్తూ సొంతంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డికి రాభోయే రోజులలో ప్రజలు మరింతగా ఆదరించి ఆశీస్సులు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, రావెళ్ళ జానకిరామయ్య, అమరనేని శ్రీనివాసరావు, షేక్.నిజాంఅలి, ముత్యాలమ్మతల్లి దేవాలయం నిర్మాణ కమిటి సభ్యులు వంగూరి వెంకటేశ్వర్లు, బొల్లికొండ వెంకటనారాయణ, నరసయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 24న జరిగే మండల స్ధాయి సదస్సును జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:* ఈ నెల 24వ తేదీన నేలకొండపల్లి లోని మండల సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ళ భవన్) నందు జరుగనున్న రైతు, కార్మిక, కూలీల మండల స్ధాయి సదస్సును జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం స్దానిక రావెళ్ళ భవన్ నందు ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకుడు రచ్చ నర్సింహరావు అధ్యతన జరిగింది. ఈ సందర్బంగా కేవి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కూలీల వ్యతిరేక విధానాలను నిరసించాలని ఆయన చెప్పారు. రైతులు, కూలీల పట్ల బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఏప్రిల్ 6వ తేదీన చలో డిల్లీ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన చెప్పారు. ఈ నెల 24వ తేదీ ఉదయం 10గంటలకు నేలకొండపల్లి రావెళ్ళ భవన్‌లో జరిగే మండల సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు సకాలంలో హజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నాయకులు ఇంటూరి అశోక్, సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కే.రేగుబల్లిలో ఆయుర్వేద వైద్యశిబిరం



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* మండల పరిధిలోని కే.రేగుబల్లి గ్రామంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యురాలు డా.ఈసం ఉషారాణి, ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయుర్వేద మందులు వాడడం వలన ఎటువంటి సైడ్ఎఫెక్టులు ఉండవని, ఆయుర్వేద మందులు వివిధ దీర్ఘకాలిక రోగాలను నయం చేస్తాయని, కీళ్ళనొప్పులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చర్మవ్యాధులు,అజీర్తి, బీ.పీ. షుగర్, దగ్గు, జలుబు వంటి జబ్బులకు ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని, ఆ మందులు వాడడం వలన పూర్తి ఆరోగ్యాన్ని పొందవచ్చునని ఆమె ప్రజలకు వివరించారు. ఈ ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరంలో 121 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ సిబ్బంది కందుల వీరభద్రం, హెల్త్ సూపర్‌వైజర్ రాంబాబు, ఆశావర్కర్ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపంద ఆవిర్బావ దినోత్సవం



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద ఆవిర్బావ దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలోని అడవిరామవరం గ్రామంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా అడవి రామవరం గ్రామంలో ఆ పార్టీ నాయకుడు మిడియం ముద్దరాజు పార్టీ జెండాను ఎగురవేశారు. వైట్ నాగారం, ఆర్లగూడెం, తదితర గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరిస్తూ ఆ పార్టీ డివిజన్ నాయకుడు సాయన్న మాట్లాడుతూ .. ప్రజాపంద పార్టీ ప్రజల్లో ఉంటూ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని గిరిజనులను, పేద ప్రజలను ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం ముందడుగు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మర్మం మారయ్య, సరియం వీరన్న, కొర్సా రామచిట్టి, సీతయ్య, శ్రీను, రామకృష్ణ, శంకర్, బాబురావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంచినీళ్ళు ఇప్పించండి .. మహాప్రభో ..

**-అలంకార ప్రాయంగా వాటర్ ట్యాంకు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా మంచినీరు అందించే పథకం దుమ్ముగూడెం మండలంలో అబాసు పాలు అవుతుంది. మండల పరిధిలోని డి.కొత్తగూడెం గ్రామంలో మిషన్‌భగీరథ ద్వారా ఆ గ్రామంలో ఉన్న ప్రజలకు త్రాగునీరు అందించేందుకు 5 సంవత్సరాల క్రితం వాటర్ ట్యాంకును నిర్మించారు. కానీ ఇంత వరకు ఆ గ్రామ ప్రజలకు పైపులైన్ ద్వారా మంచినీరు అందించడంలో అధికారులు విఫలమయ్యారని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు త్రాగుదామనుకునే ప్రజలకు నిరాశే మిగిలింది. గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంకు అలంకార ప్రాయంగానే దర్శనమిస్తుంది. గ్రామంలో మంచినీటి సరఫరాపై మిషన్‌భగీరథ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని బిజేపీ మండల అధ్యక్షుడు, ఆ గ్రామస్తుడు అయిన తెల్లం శేఖర్ ఆరోపిస్తున్నారు. మండలంలోని సుమారు 100 గ్రామాలు ఉంటే మా గ్రామానికే ఈ దుస్థితి ఏర్పడిందని ఆయన వాపోయాడు. మిషన్ భగీరథ ద్వారా ఆ గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.






## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:* ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య పిలుపు నిచ్చారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా పార్టీ పుట్టినరోజును పురస్కరించి బుధవారం నేలకొండపల్లి , సదాశివపురం గ్రామాలలో పార్టీ జండాలను సీనియర్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, చిర్రా భిక్షం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా నాయకులు గూడెల్లి పెద్ద వెంకన్న, సత్తి, కొమ్ము రాములు, చిర్రా నాగులు, యంద్రాతి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భద్రయ్య మృతికి బ్రహ్మయ్య సంతాపం



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:* ఇటీవల కోనాయిగూడెం గ్రామంలో గోరెంట్ల భద్రయ్య మృతి చెందాడు. బుధవారం మృతుడు గోరెంట్ల భద్రయ్య దశదిన కార్యక్రమంకు హజరైన నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య సంతాపం తెలిపారు. మృతుడు గోరెంట్ల భద్రయ్య చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు గోరెంట్ల భద్రయ్య కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, గొలుసు రవి, మేకల వెంకటేశ్వర్లు, గోరెంట్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:* బిజెపి రాష్ట్ర నాయకుడు కొండపల్లి శ్రీధరరెడ్డి కమ్యునిస్టుల పై చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలని లేని యడల తగిన బుద్ది చెబుతామని అనాసాగరం గ్రామ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి బొడ్డు మధు హెచ్చరించారు. బుధవారం అనాసాగరం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో బొడ్డు మధు మాట్లాడుతూ గత మంగళవారం అనాసాగరం గ్రామంలో జరిగిన బిజెపి పార్టీ కార్నర్ మీటింగ్‌లో బిజెపి రాష్ట్ర నాయకుడు కొండపల్లి శ్రీధరరెడ్డి కమ్యునిస్టుల పై చేసిన తప్పుడు వ్యాఖ్యానాలను బొడ్డు మధు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ఉద్యమాలు చేస్తున్న కమ్యునిస్టుల పై బిజెపి నాయకులు తప్పుడు విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో అనాసాగరం గ్రామ సిపిఎం నాయకులు పుల్లారావు, రాజేష్, భరత్, వెంకటేశ్వర్లు, సిద్దు, శ్రీనివాస్, నాగేంద్రబాబు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన అలవర్చుకోవాలి

*కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:* కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాలపురంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై బుధవారం అవగాహన కల్పించారు.పల్లెసుద్దులు ద్వారా కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు.పోలారి రాము కళా బృందం కళారుపాల ద్వారా అవగాహన కల్పించి స్థానికులను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం రమణ,ఆశావర్కర్లు,లింక్ వర్కర్ ఆదెర్ల శంకర్,కళాకారులు నరాటి చంద్ర మోహన్,ఆరెంపుల సతీష్,లక్ష్మీకాంతమ్మ,కొండా

# పోడు పట్టాల పంపిణీలో తప్పులు లేకుండా అప్‌లోడ్ చేయాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:** పోడు పట్టాల పంపిణీ ప్రక్రియలో పాలిగన్ మ్యాపులు తప్పులు లేకుండా కరెక్టుగా అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులతో ఐడీవోసీలో పోడు లబ్ధిదారుల ఫోటోలు కరెక్షన్, పాలిగన్ మ్యాపులు అప్‌లోడ్ చేసే ప్రక్రియపై ఆయన సమీక్షించారు. పోడు ప్రక్రియ చివరి దశకు వచ్చిందని, ఎలాంటి తప్పులకు తావు లేకుండా చూడాలని, నిష్పక్షపాతంగా ఎంతో పకడ్బందీగా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఫోటోలతో పాటు విస్తీర్ణంలో సవరణలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫోటోలు, విసీనతర్ణంలో వచ్చిన



వ్యత్యాసాలను సరిచేసే అంశంపై తహసీల్దార్లు, ఎంపీడీవోలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు స్వర్ణలత , రత్నకల్యాణి, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# సోషల్ ఆడిట్ పెండింగ్ పేరాలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:** సోషల్ ఆడిట్ పెండింగ్ పేరాలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి గ్రామీణ అభివృద్ధి సంస్థ ముఖ్య కార్యదర్శి సందీప కుమార్ సుల్తానియా, డైరెక్టర్ హను మంతరావు సోషల్ ఆడిట్ పేరాలు, ఉపాధి పథకం పనులకు లేబర్ మొబలైజేషన్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఏపీడీ సుబ్రహ్మణ్యం, రమణ తదితరులు పాల్గొన్నారు.



# స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అమోఘం

**మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:** స్కౌట్స్ అండ్ గైడ్స్ సామాజిక సేవలు అమోఘమని, ఎంతో స్ఫూర్తిదాయకమని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్



అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సింగరేణి హైస్కూల్ నందు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ థింకింగ్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్సరం స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం స్థాపించిన రాబర్ట్ బడేన్ పోవెల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 22న వరల్డ్ థింకింగ్ డే కార్యక్రమం నిర్వహించుకుంటామన్నారు. తొలుత రాబర్ట్ బడేన్ పోవెల్ చిత్రపటానికి పూల మాల వేసి స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విద్యార్థులు శాంతి యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాసరావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వీ.ప్రభాకర్‌రావు, హసీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ఞాన గనులు గ్రంథాలయాలు

**ప్రభుత్వ విప్ రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:** విజ్ఞాన గనులు గ్రంథాలయాలు అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌లో రూ.కోటి వ్యయంతో నిర్మించే నూతన లైబ్రరీ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అన్ని రకాల పుస్తకాలతోపాటు పత్రికలు, అవసరమైన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంటుందన్నారు. ఒక ఎకరం భూమిలో నూతనంగా లైబ్రరీ భవనాన్ని నిర్మించి చుట్టూ ఆహ్లాదకరమైన గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కొత్తగా లైబ్రరీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పనులు త్వరగా ప్రారంభించి వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఐటీడీఏ డీఈ రాములు, ఏఈలు ఐఏఎస్ ప్రసాద్, రామారావు, సర్పంచ్ కొమురం జంపేశ్వరి, ఉప సర్పంచ్ తరుణ్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జావీద్‌పాషా, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, ఆర్.రామిరెడ్డి, బి.నవీన్, ఆర్.వెంకటరెడ్డి, టి.యాదగిరి గౌడ్, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, ముద్దంగుల కృష్ణ, పి.చంద్రకళ, షబాన, కత్తి రాము, యూసఫ్‌షరీఫ్, శంకర్, రవి, శ్రీను, అప్పాజీ, ఈశ్వరయ్య, ముత్యాలమ్మనగర్, సంతోష్‌నగర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం చైర్మన్‌పై.. అవిశ్వాసానికి రంగం సిద్ధం

**- డీసీవోకు తొమ్మిది మంది డైరెక్టర్లు వినతి**

**జూలూరుపాడు, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:** జూలూరుపాడు సహకార సంఘం చైర్మన్‌పై అవిశ్వాసానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు సిద్ధమయ్యారు. ఈ మేరకు బుధవారం డీసీవో వెంకటేశ్వర్లును కలిసి అవిశ్వాసానికి ఏర్పాటు చేయాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. సహకార సంఘంలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా వారిలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు , సీపీఐకి చెందిన ఒకరు, సీపీఎంకు చెందిన ఒకరు మొత్తం తొమ్మిది మంది కలిసి డీసీవోను కలిశారు. ప్రస్తుతం సహకార సంఘం చైర్మన్‌గా పనిచేస్తున్న లేళ్ల వెంకటరెడ్డి ఇటీవల మారిన రాజకీయ పరిణామంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట నడిచారని, దీంతో






మండలంలో సహకార సంఘం చైర్మన్‌తో పాటు పలువురిని టీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించారని, ఈ నేపథ్యంలో చైర్మన్ మార్చేందుకు టీఆర్ఎస్ నాయకులు సన్నద్ధమయ్యారు.



# హోండా యాక్టివా హెచ్ స్మార్ట్ విడుదల

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:** హోంగా కంపెనీ నూతనంగా తయారు చేసిన హోండా యాక్టివా హెచ్ స్మార్ట్ స్కూటీని డీటీవో వేణు మార్కెట్‌లోకి విడుదల చేశారు. మండల కేంద్రంలోని కటకం హోండా షోరూం యజమాని గిరిప్రసాద్, ఆకాష్, మేనేజర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. హోండా మోటార్ సైకిల్ మార్కెట్‌లోకి మరో స్కూటర్‌ను విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. యాక్టివా 6జీని అప్‌డేట్ మోడల్‌తో వినియోగదారులకు ఈ స్కూటీని అందిస్తుందని, ఈ స్కూటీ టాప్ ఎండ్ వెర్షన్ పాటు హెచ్ స్మార్ట్ టెక్నాలజీతో మార్కెట్‌లోకి విడుదలైందన్నారు. యాంటీ థెఫ్ట్ సిస్టంతో సహా అనేక కొత్త ఫీచర్లు ఉన్నాయని చెప్పారు.

# పాల్వంచలో మైనింగ్ అధికారుల మెరుపుదాడులు

**పాల్వంచ, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:** అక్రమంగా నడిపిస్తున్న ఓ క్వారీపై మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు బుధవారం సంయుక్తంగా మెరుపు దాడులు చేశారు. జిల్లాలోని పాల్వంచ మండల పరిధిలోని తోగ్గూడెంలో సతీష్ క్వారీలో అక్రమంగా డ్రిల్లింగ్ చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించి ఒక టిప్పర్, ఒక బ్రేకర్, రెండు ప్రొక్లైన్‌లను సీజ్ చేశారు. ఈ దాడుల్లో మైనింగ్ ఏడీ జేసింగ్, రూరల్ ఆర్ఐ హచ్చా పాల్గొన్నారు.

# హాస్టల్ వర్కర్‌ల సమస్యలను పరిష్కరించండి

**-సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు**

**భద్రాచలం, ప్రభాతవార్త :** గిరిజన ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు గిరిజన ఎమ్మెల్యేలకు పట్టవా అని ప్రశ్నించారు. గిరిజన కార్మికులు 39 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను ప్రభుత్వం గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు పట్టించుకోవడం లేదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు ప్రశ్నించారు. హాస్టల్ వర్కర్ల ఐటీడీఏ ముందు జరిగిన ధర్నాలో మధు పాల్గొని మాట్లాడుతూ .. 39 నెలలుగా వేతనాలు లేకుండా కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. బకాయి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా దున్నపోతు మీద వాన పడిన చందంగానే వ్యవహరిస్తుందని విమర్శించారు. డైలీవేజ్ వర్కర్లకు 10 నెలలు వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాల చెల్లింపుపై ఈ కుబేర్‌లో పెట్టిన ఫ్రీజింగ్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రావాల్సిన వేతనాలకు సంబంధించిన చెక్కును ఆర్థిక శాఖ వెంటనే పాస్ చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని కోరారు. ఐదు సంవత్సరాల సర్వీస్ గలిగిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు చెల్లించే వరకు ఔట్‌సోర్సింగ్ కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు. పాల్వంచ ఏటీడబ్ల్యూ మార్చుకోవాలని హెచ్చరించారు. వేతనాలు లేకుండా చేయడానికి కుట్రలు చేస్తున్నారని వారి పద్ధతి మార్చుకోవాలని అన్నారు. వేతనాలు లేకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని వార్డులను ప్రశ్నించారు. మీకు జీతాలు రాకపోతే మీరు ఉద్యోగం చేస్తారా అని నిలదీసారు. ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని ఆర్థిక మంత్రి మీద ఒత్తిడి తెచ్చి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు ముందు సీఐటీయూ కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఇజల్లా అధ్యక్షులు కే.బ్రహ్మచారి, హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్, జిల్లా నాయకులు జలంధర్, ముత్తయ్య, లక్ష్మణ్‌నాయక్, రామ, జయమ్మ, మంగమ్మ, యశోద, బాలరాజు, కోడి లక్ష్మి, నాగమణి, రాములు, స్వరూప, భద్రమ్మ, అజిత, తదితరులు పాల్గొన్నారు.